దూరప్రాచ్య పరిస్థితిపై కామన్వెల్తు ప్రధానుల చర్చలు

ఆంధ్రపత్రిక

నవంబరులో రాష్ట్రమంత్రుల రేషనింగ్

5-వ పేజీ

3-వ పేజీ 300014

The Andhra Patrika, Madras. { Regd. No. M 18 Vol 35 No. 191 THURSDAY 14th OCTOBER 1948 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

భారతసమితిలో శాశ్వతంగా చేరిపోవుటద్వారానే నవకాశ్మీర్

కాశ్మీర్‌లో పాకిస్థాన్ సేనలుపోరాడుతూ ఉన్నంతకాలం ఉభయ అధినివేశాలకూ మైత్రి దుస్సాధ్యం



దేశాభ్యున్నతికి ఐక్యత అత్యవసరమని పటేల్ ఉద్ఘాటన

ఢిల్లీ, అక్టోబర్ 12: దసరా ఉత్సవ సందర్భమున ఇచ్చటమహారాష్ట్రులును గుజరాతీలును కలిసి తాత్కాలిక ప్రధానామాత్యుడైన సర్దారు వల్లభభాయి పటేలు గారికి ఎస్. వి. గాడ్గిల్ (కేంద్రమంత్రి) గృహమున సత్కారముచేసిరి. అప్పుడు మాట్లాడుచు సర్దారు పటేలు అనేక విషయములనుగూర్చి ఈ విధముగా ముచ్చటించెను:

"మహారాష్ట్రి, గుజరాతీ జాతులవారు కలిసి ఈ ఉత్సవము జరిపించుట శుభసూచకము. జాతి, రాష్ట్రం, భాషా విభేదములు నశించి ఐక్యతద్వారా దేశముఅభ్యుదయ మందుకోవలెను. నేడు దేశము బాహ్యాంతర శత్రువులనుండి విముక్తి పొందినది. హైదరాబాదు ఒకసమస్యగా పరిణమించినది. కాని తీవ్రమైనచర్యలను తీసికొన ఇండియా ప్రభుత్వం అనుకొనలేదు. కాని నిజాముప్రభుత్వమున్నూ ఆయన సలహాదారులున్నూ మాట దక్కనివ్వలేదు. ఇండియాసేనలు తమ పరాక్రమము చూపగానే అమనుష్య ముగిసెను. అయితే బిటనులో కొందరికిది రుచించలేదు. నూరు ఎలుకలను దిగమింగి తీర్థయాత్రలకు బయలు దేరిన పిల్లి సామెతగా వీరు ఇండియాకు నీతిబోధలు చేయసాగిరి.

ముందు కర్తవ్యమును గురించి ఆయన యిట్లు చెప్పెను. "ఐక్యత ద్వారా కష్టించి దేశమును బలవత్తరము చేసుకొనవలెను. ఇండియాపట్ల మిత్రులకు గౌరవము, శత్రువులకు భీతియు కలుగవలెను. కనీసము 5 ఏళ్ళు కష్టించిన గాని ఇది సాధ్య పడదు. సైనికబలము లేక ఏదేశమును నిలువ లేదు.

(5-వ పేజీ చూడుడు)

పాలస్తీనా అరబ్ ప్రభుత్వం

అధికారపూర్వకంగా ఇరాక్ ఈజిప్టుల పరిగణన

కైరో, అక్టోబరు 12: ఇటీవల పాలస్తీనాలో నూతనముగా నెలకొల్పబడిన అఖిల పాలస్తీనా అరబ్ ప్రభుత్వమును, ఈజిప్టుప్రభుత్వం నేటిరాత్రి అధికారపూర్వకముగా గుర్తించెను. ఈ విషయమును కైరోలోని ఈజిప్టు ప్రభుత్వం ఈదివరకే ప్రకటించినది.

అఖిల పాలస్తీనా అరబ్ ప్రభుత్వమును గుర్తించుటకు రాయల్ ఈజిప్షియన్ ప్రభుత్వము నిర్ణయించుకొనెను. ఈజిప్షియన్ మంత్రిమండలి అధ్యక్షుడు తన ప్రభుత్వ నిర్ణయమును అఖిల పాలస్తీనా అరబ్ ప్రభుత్వ ప్రధాని హిల్మీపాషాకు తెలియపర్చెను."

జరూసలెం మఫ్తీనాయకత్వమున ఏర్పడిన యీ అఖిల పాలస్తీనా అరబ్ ప్రభుత్వమును గుర్తించినట్లు ఇరాక్ ప్రభుత్వము కూడా ఈ రోజు ఉదయమే ప్రకటించెను.

బెర్లిన్ ఫిర్యాదుపై తుదినిర్ణయానికి 24 గంటలలోగా మండలిసమావేశం

రాజీప్రయత్నాలు తమకు రుచించలేదని పశ్చిమ రాజ్యత్రయం స్పష్టీకరణ

పారిస్, అక్టోబరు 12: ఆరు రోజుల క్రితం పశ్చిమరాజ్యత్రయం అందచేసిన బెర్లిన్ ఫిర్యాదుపై తుదితీర్పొసంగుటకుగాను వచ్చే 24 గంటలలోగా, భద్రతామండలి సమావేశంకావచ్చునని అనుకొనుచున్నారు.

ఉభయపక్షములకు రాజీ కుదుర్చుటకై జరుగుచున్న మధ్యవర్తి ప్రయత్నములు తమకు రుచించలేదని బ్రిటన్ అమెరికా ఫ్రాన్సులు మండలి అధ్యక్షుడైన బ్రాముగ్లియాకు స్పష్టము చేసినవి.

ఫిర్యాదువిషయమై మండలిలోజరుగుచున్న విలంబన, పశ్చిమరాజ్యత్రయమునకు దుస్సహముగా నున్నదని, "బెర్లిన్‌పై సోవియట్ దిగ్బంధము" ప్రపంచశాంతికి ముప్పుఘటిల్ల చేయునా లేదా అను అంశముపై మండలి సుస్పష్టముగా తీర్పొసంగవలెనని పశ్చిమ రాజ్యత్రయప్రతినిధులు కోరుచున్నారని తెలియుచున్నది.

బెర్లిన్ సమస్య అత్యవసరముగా పరిష్కరింపబడవలసినదను అభిప్రాయముతో భద్రతామండలి, తమ ఫిర్యాదుపైతీర్పొసంగుటకు వీలైనంతత్వరగా సమావేశం కావలెనని అడుగుటకు పశ్చిమ రాజ్యత్రయ ప్రతినిధులు నిశ్చయించుకొనిరి. పశ్చిమరాజ్య ప్రతినిధులు ఒకముసాయిదా తీర్మానమును తయారుచేసి మండలికి ప్రతిపాదించ నున్నారని తెలియుచున్నది.

బూకంపం

పూనా, అక్టోబరు 13: మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వేళ పూనాకు సుమారు 980 మైళ్ల దూరములో స్వల్ప మాత్రముగా భూమి కంపించినట్లు పూనా వాతావరణ పరిశోధనాగారములో సిస్మోగ్రాఫ్ సూచించినది.

పరిష్కారమునకు కేంద్రప్రభుత్వ ప్రయత్నములనుకాదనిబొంబయిలో 20 వేలమంది రేవుకార్మికులసమ్మె

బొంబాయి, అక్టోబరు 12: దసరా ఉత్సవాలకారణంగా బొంబాయిరేవు అధికారులు పూర్తి సెలవుదినముగా ప్రకటించిన నేటిదినం ఉదయంనుండీ 20 వేల మంది పనివారు సమ్మెను ప్రారంభించిరి. పరిస్థితులింతవరకూ ప్రశాంతముగనే ఉన్నవి.

ఈ 20 వేలమంది సమ్మెదారులలో రిజిస్టరు అయినవారు, కానివారు అన్నిరకాల రేవు కూలీలు ఉన్నారు.

నిన్న 7000 మంది కార్మికులు రేవునుండి వెళ్లిపోయినా, అదిసమ్మెప్రారంభంకాదనీ, తమ నోటీసుప్రకారం నేడే ప్రారంభ దినమనీ, సమ్మెనాయకులు ప్రకటించిరి. కార్మికుల కోర్కెలను పరిశీలించుటకు భారత ప్రభుత్వము రెండు రాజీసంఘములను నియమించినా, దానిని లెక్కచేయక ఈ విధముగా సమ్మెకు ఉపక్రమించుట క్రమవిరుద్ధమనీ, అతిముఖ్యమైన రేవుపనులను ఈవిధముగా మానివేయుటచేత వారిపై తగిన చర్యలు గైకొనబడుననీ, రేవుప్రదేశములో అక్కడక్కడ అధికారుల నోటీసులు అంటించబడినవి.

సమ్మె క్రమవిరుద్ధమని తమరింతవరకూ

5 వ పేజీ చూడుడు

ఆశయం సిద్ధించగలదు

అధినివేశంలో సంస్థానచేరికను ధృవపరుస్తూ జాతీయమహాసభ తీర్మానం

పాకిస్థాన్‌తో పొత్తు కుదరదని స్పష్టీకరణ

శ్రీనగర్, అక్టోబరు 12: "పాకిస్థాన్ జాతిద్వయ సిద్ధాంతముపైనా, మత విద్వేషంపైనా ఏర్పడినది. ఇట్టిదేశములో కాశ్మీర్‌కు తావులేదు. కనుక కాశ్మీర్ జాతీయమహాసభ కాశ్మీర్ భారత సమితిలో చేరుటను పూర్తిగ సమర్థించుచున్నది. భారతదేశములో చేరుట ద్వారా నవ కాశ్మీర్ నిర్మాణమును మేముసాధింపగలము." అని కాశ్మీర్ జాతీయమహాసభ ప్రత్యేక సమావేశము నేడిచట సమావేశమై ఏకగ్రీవముగ తీర్మానించెను.

సమావేశమునకు 300 మందికి పైగా ప్రతినిధులు హాజరైరి. శత్రు ఆక్రమణ యందున్న ప్రాంతములనుండి రహస్యముగ వచ్చి ప్రతినిధులీ సమావేశములో పాల్గొనిరి. సమావేశములో ఈతీర్మానమును ఆమోదించినపుడు సభలో హర్షధ్వానములు మిన్నుముట్టెను. ప్రతినిధులు, ప్రేక్షకులు అత్యధిక ఉత్సాహమును ప్రదర్శించిరి. కాశ్మీరుప్రధాని షేక్ అబ్దుల్లా సమావేశమున కధ్యక్షత వహించిరి. మహాసభ కార్యదర్శి మౌలానా మహమ్మద్ సయ్యద్ ఈతీర్మానమును ప్రతిపాదించిరి. కాశ్మీర్ ప్రజానీకము నిశ్చితాభిప్రాయమునే ఈతీర్మానము వెల్లడించుచున్నదని చెప్పిరి.

ప్రధాని షేక్ అబ్దుల్లా సమావేశమును ప్రారంభించుచు గత చరిత్రను దీర్ఘముగ సమీక్షించిరి. ఈ సమావేశముచేయు తీర్మానము సంస్థానమందలి 40 లక్షల ప్రజలకొరకే గాక సంస్థానం వెలుపలనున్న కోట్లాదిప్రజలకు చాల ప్రధానమైనదికావలదనిరి.

శ్రీనగర్‌లో ఇతఃపూర్వం ఎన్నడూ కాశ్మీరు ప్రజాప్రతినిధులు ఇంత అసంఖ్యాకంగా ఇలా సమావేశం అయిఉండలేదు. ఈ ప్రత్యేక సమావేశములో అన్ని వర్గములవారు పాల్గొనిరి.

తీర్మానం పాఠం

జమ్మూ, కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యవర్గము 1800 పదములతోకూడిన ఒక తీర్మానమును చేయుచు, భూస్వాముల నిరంకుశత్వమునకు ఆలవాలమైన పాకిస్థాన్‌లో ఎప్పటికీ కాశ్మీర్ చేరజాలదనీ, నవ కాశ్మీర్ జాతి, మత, కుల, ఆర్థిక అసమానత్వమును అధిగమింప నిశ్చయించినదనీ ఉద్ఘాటించెను.

"ఏదేశములో చేరుటా అనే విషయమును మహాసభ భాగుగా ఆలోచించినది. నవ కాశ్మీర్ నిర్మాణమును సాధింపవలెనని, ప్రజల హక్కులను నూతన దృక్పథముతో పరికింపవలెనని ఆశించుచున్న కాశ్మీర్ నిరంకుశత్వమునకు, భూస్వామిక విధానమునకు నెలవైన పాకిస్థాన్‌లో తాను మనజాలనని గ్రహించినది. నవ కాశ్మీర్ జాతి, మత, వర్ణ, ఆర్థిక అసమానత్వమును అధిగమింప నిశ్చయించినది. దోపిడీ విధానమును నిర్మూలింపనది దృఢ కంకణము కట్టుకొన్నది. సామాన్య మానవుని దాస్యబంధములనుండి విడిపింపవలెననే ప్రాతిపదికతో మొదలయ్యే ఇట్టి కార్యక్రమమునకు

5 వ పేజీ చూడుడు

నోబెల్ శాంతి బహుమానం

న్యూయార్క్, అక్టోబరు 10: ప్రపంచ శాంతి ప్రతిష్ఠాపన కృషికి యివ్వబడే నోబెల్ శాంతి బహుమానము యీ సంవత్సరము, స్వర్గస్థులైన గాంధీమహాత్మునకు, బెర్నాడోట్‌కు ఉమ్మడిగా యివ్వ సంకల్పించనట్లు, నోబెల్ బహుమానకమిటీ సభ్యుడైన క్రిస్టియన్ ఆఫెహార్ వెల్లడించెను. సజీవులైన వారికి బహుమాన మివ్వవలెనని ప్రస్తుత నిబంధనలలో కలదు. కాని వ్యక్తుల జీవితానంతరముగాని. వారి కృషికి గౌరవార్థముగా యీ బహుమానము నిచ్చుటకు వీలుగా నిబంధనలు సవరింప బడును. జీవితానంతరం నోబెల్ బహుమానము లిచ్చుటకు యిదే మొదటిసారి.

"శాంతి ప్రతిష్ఠాపనకై తన జీవితము నర్పించినవారికి బహుమానమిచ్చుట సహజమై యున్నది. ఈ బహుమానమును మొదట యేర్పాటుచేసినప్పుడు శాంతిప్రతిష్ఠాపనకై కృషి చేయువారికి ప్రాణాపాయము కలుగవచ్చునను విషయము ఊహింపబడలేదు. కనుక శాంతికొరకై అటువంటి త్యాగముచేసినవారిని బహూకరించుట వీలులేదనుట విషాదకరము." అని క్రిస్టియన్ ఆఫ్ ఫేడార్ చెప్పెను.

అణుశక్తి కంట్రోలు విషయమై అగ్రరాజ్యాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన

భారతప్రతినిధివర్గ జోక్యంవల్ల పరిష్కారమైనట్లు సర్ బి. ఎన్. రావు ప్రకటన

పారిస్, అక్టోబరు 12: అణుశక్తి విషయమై కెనడా ప్రతిపాదించిన తీర్మానమును కొన్ని మార్పులతో ఐక్యరాజ్యసమితి రాజకీయ ఉపసంఘం నేడు ఆమోదించెను. ఇండియా ప్రతినిధి సర్ బెనెగల్ నరసింగరావుగారు చేసిన సూచనను పురస్కరించుకొని కెనడా తన తీర్మానంలో, అణుశక్తి కమిషన్ తిరిగి పని ప్రారంభించవలెనని ఒక కొత్త క్లాజును చేర్చినది. ఈ క్లాజుతో సహితంగా నేటి సబ్‌కమిటీ సమావేశం కెనడా తీర్మానం ఆమోదించబడెను. ఆటమిక్ ఎనర్జీ కమీషన్‌చేత తిరిగి పని ప్రారంభింపజేయవలెనని, సబ్ కమిటీచేత ఒప్పించడంలో ఇండియా ప్రధానపాత్ర వహించిందని చెబుతూ, సర్ బి. ఎన్. రావుగారు ఇట్లనిరి:-"ఈ విషయమై అగ్రరాజ్యాలకు వారంరోజులుగా ఏర్పడిన ప్రతిష్టంభన, ఇండియా జోక్యంవల్ల ఇవాళ తెగింది. ఇండియా శాంతి సంధాతగా వ్యవహరించుటకు ప్రయత్నించెను. కెనడా మొదటి సారి ప్రవేశపెట్టిన తీర్మానంలో ఆటమిక్ ఎనర్జీ కమీషన్‌లోని అధికసంఖ్యాకులు సమర్పించిన నివేదికను ఆమోదించమనడం తప్ప సమస్యా పరిష్కారమునకు మార్గమును సూచించలేదు.

కమీషన్ ఇంతవరకు చేసిన కృషి ఫలప్రదం కాలేదనీ, కాబట్టి కమీషన్ మళ్లీ మొదట్నుంచీ పని ప్రారంభించవలెననీ రష్యన్లు వాదించుచూ వచ్చిరి; అందుచేత ఇండియా మధ్యేమార్గం అవలంబించి, ఉభయులకు రాజీ కుదర్చడానికి ప్రయత్నించినది.

అణుశక్తి కంట్రోలుకూ, ఆటంబాంబు నిషేధానికీ, సంబంధించి ఒక ఒడంబడిక ముసాయిదాను తయారుచేయుటకే మొదట ఆటమిక్ ఎనర్జీ కమీషన్ నియమించబడినది కాబట్టి, కమీషన్ మళ్ళీ పని ప్రారంభించి లక్ష్యమును సాధించుటకు ప్రయత్నించవలెనని ఇండియా సూచించెను. ఈ సూచనకే కొద్దిమార్పులతో కెనడా తన తీర్మానములో చేర్చెను.

కమీషన్ పని ప్రారంభించుటకు ముందు కమీషన్‌లోని 6 గురు శాశ్వత సభ్యులు సమావేశమై, తమలోతమకు కొన్ని కనీస ప్రాతిపదిక అంశములమీదనైనా సమాధానము కుదిరినదీ లేనిదీ తేల్చుకోవలెను. ఈ విధముగా చర్చలకు కొంత ప్రాతిపదిక ఏర్పడినదని నమ్మకంకలిగిన తరువాతనే, కమీషన్ సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయవలెనని కెనడా తనతీర్మానంలో కోరెను.

మొత్తముమీద పరిస్థితి ఇప్పుడు ఇదివరకుకన్న ఆశాజనకంగా ఉన్నది. మూడు పక్షాలవారు కమీషన్ తిరిగి పని ప్రారంభించవలెనని అంగీకరించుచున్నారు."

అధ్యక్షుడు బెనెగల్ నరసింగరావుగారు సభా వ్యవహారములను నిర్వహించిన తీరును, సభికులందరూ ప్రశంసించిరి.

కెనడా తీర్మానమునకు అనుకూలంగా 8 కోట్లు, వ్యతిరేకంగా 2 కోట్లు (రష్యా, యూక్రైన్) వచ్చెను. ఈ క్వెడార్ తాటస్థ్యము వహించెను. ఈ తీర్మానము తిరిగి సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడవలసియున్నది.

"గాంధిజీ సుస్థిరమైన పునాది వేసినందుననే మా కృషి భస్మీభూతంకాక నిలబడింది"

లండన్ సన్మానసభలో ప్రధాని నెహ్రూ అభిభాషణ



లండన్, అక్టోబర్ 12: "బ్రిటిష్, భారత ప్రజలమధ్య అతి సన్నిహితమైన సంబంధ బాంధవ్యములు పెంపొందవలెనని నేను వాంఛించుచున్నాను" అని ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, లండన్ 'కింగ్స్‌వే' హాలునందు మహోపన్యాసము గావించిరి. పతాకతోరణములతో నలంకరింపబడి, ఆ మందిరము శోభాయమానముగ నుండెను. భారతీయులు, భారత హితాభిలాషులైన ఆంగ్లేయులు, రెండు వేలమంది ఆ మందిరమున క్రిక్కిరిసి యుండిరి.

భారత ప్రధానిగా, లండను ప్రజలకు ప్రథమదర్శన మొసంగుచున్న నెహ్రూ పండితునకు మహోత్సాహముతో, స్వాగత మొసంగుచున్న యీ ప్రముఖులలో చాలమంది, లోగడ, యిదే పురమందిరమందు, నెహ్రూ భారత స్వతంత్రవాంఛను వెలిబుచ్చుట వినియుండిరి.

భారత స్వాతంత్ర్య చిత్రనిర్మాతలలో నొకరగు ప్రముఖ రాజకీయవేత్త పెథిక్ లారెన్స్‌గారు ఈసభకు అధ్యక్షత వహించిరి. మౌంట్‌బాటన్‌పతి నెహ్రూకు పార్శ్వమున వేదికపై నుండిరి. భారతదేశమున ఆమె యొనర్చిన సేవను నెహ్రూ ఎంతో సౌహార్దముతో అభినందించి యున్నాడు. ఇండియా లీగువారి ఆధిపత్యమున యీ సమావేశ మేర్పరుపబడినది.

భారతగాయక సమ్మేళనముల గీతాప్రదర్శనములతోనూ, 'జైహింద్' నినాదములతోనూ, సంతోషపూరితములైన నిరంతర విజయధ్వానములతోనూ ప్రధానికి అఖండస్వాగత మొసంగబడెను.

బ్రిటిషుమిత్రుల అభినందనములకు సమాధానముగా నెహ్రూ వందనము లర్పించెను. ఆయన మొదట హిందీలోనూ, తరువాత,

4 వ పేజీ చూడుడు

రాయచూరులో బంగారు గనులు

మూడునెలల్లో తదుపరి కేంద్రమయ్యే అవకాశం

హైదరాబాద్, అక్టోబర్ 11: రాయచూరులో కనబడిన బంగారు గనులు గత సెప్టెంబరు 30 నుండి పని ప్రారంభమైనదని సంస్థాన అధికారవర్గాలు తెలియచున్నవి. ఆ పనికి కావలసిన సామగ్రి బొంబాయి రేవులో [illegible] మొదట నాటుపనిముట్లతో పని ప్రారంభించబడినది. మూడు నెలలలోగా రాయచూరును అధునాతనమైన పెద్ద బంగారు గనులకేంద్రంగా తయారుచేయడం సాధ్యపడగలదని అధికారులు [illegible] చున్నారు. ఈ బంగారు గనులు రాయచూరునకు దగ్గరలో కొండ [illegible] నున్నవి. ఇంతవరకు ప్రారంభించిన 60 లక్షల రూపాయలు [illegible]

అంబాలా, అక్టోబర్ [illegible] వారం మధ్యలో [illegible] బాలాలో స్వల్పమాత్రంగా [illegible] చింది.

జిల్లా ఏజంట్లు నియామకం

MADURA RAMSUNDAR READYMADE GARMENTS

ఈ దిగువ వారిని మా జిల్లా ఏజంట్లుగా నియమించితిమని తెలుప సంతసించుచున్నాము.

నెల్లూరు & కృష్ణాజిల్లాలు.
1. మెసర్సు నెల్లూరు డ్రెస్ హోం, ట్రంకురోడ్, నెల్లూరు.
2. మెసర్సు ది సెంట్రల్ స్టోర్సు, గాంధినగర్, బెజవాడ.
ప్రొప్రయిటరు: శ్రీ సి. సుబ్రహ్మణ్యం, బి. ఎ.,

గుంటూరు జిల్లా
మెసర్సు శ్రీనివాస డ్రెస్ హౌస్, డల్‌పేట 3-వ లైను.
షరా:-పై ఏరియాలో [illegible] ఏజంట్లు, ఇతర వ్యాపారస్తులు [illegible] ముందు వారి అవసరములకు [illegible] పై పరములలో సంప్రదించవలెను.

"RAMSUNDAR" DRESS MFG. Co., MADURA
Makers of High Class Readymade Garments.
Sales Depots at: Madras - Kumbakonam - Tanjore.

అందమైన డిజైనులలో 18 క్యారట్ రోల్డు గోల్డుసగలు లభించును. 10 ఏళ్ళ వ్రాతమూలకపు గ్యారంటీ. మేలైనరంగు - పనితనము. ఏటేటా స్త్రీలకు వ్యాపారభోగట్టాలకు వ్రాయుము. క్యాటలాగు ఉచితము.

N. KRISHNAPPAIA & Co.
Jewellers, Kadir Road - Mangalore (S. I.

జర్మన్ కెమేరా



ముందా నంతరం నిగుమతి చేయడం యిదే మొదటిసారి. చూడటానికి అందంగా వుంటుంది. ప్రారంభ కులు తీయవచ్చును, గూడ 4×4 సైజు ఫోటోలు ఖరీదు రు. 18/-లు పోస్టేజి రు. 1-4. ఒక డజన్ ఫోటోలకు ఫిలిములు ప్రతి కెమేరాతో ఉచితంగా యివ్వబడును.

PARKAR WATCH Co.
166, Harrison Road, CALCUTTA.

మలబద్ధకము - జయింపుము

ఆరోగ్యమునకు మూలకందము

ఆరోగ్యమునకు పెద్ద శత్రువు మలబద్ధకము. దీనివలన అనేక రోగములు కలుగుచున్నవి. ఆకలి అరుచి, వ్యాధులకు దారితీసి, మీ జీవితమును పాడుచేయును. అయితే, ప్రపంచ ఖ్యాతిగాంచిన టానిక్-మందులతో సమానమైన బైల్ లీన్సును తీసికొన్నట్లయితే, మలబద్ధకమును పారద్రోలవచ్చునని డాక్టర్లు నిరూపించియున్నారు.

అమోఘమైన పది ద్రవ్యములుగల బైల్ లీన్సు, లోపలిమలినమును పోగొట్టి పైత్యము, తలనొప్పులు, కడుపుబ్బరము, బలహీనత, నీరసము, తదితర మామూలు రుగ్మతలను గుణపరచును. కేవలము వనస్పతి సంబంధమైన బైల్ లీన్సు మీకు జీర్ణక్రియ చేయుట కు మరియు శుద్ధిపరచుటకు తోడ్పడి మీ ఆరోగ్యం యింతకు పూర్వం కలిగి వుండనంతగా అభివృద్ధి పరచును. ఇప్పటికే వేలకొద్దీ బైల్ లీన్సు ప్రచారంలో వుంది. మీ ఆరోగ్యం యింతకు పూర్వం కలిగి వుండనంతగా అభివృద్ధి పరచుటకు బైల్ లీన్సు

హైదరాబాద్ మిలిటరీ గవర్నరుతో వి. పి. మీనన్ సంప్రతింపులు

జనరల్ చౌదరితో బీరార్ రాకుమారుని గోష్ఠి

హైదరాబాద్, అక్టోబరు 12: భారతప్రభుత్వ సంస్థాన శాఖ కార్యదర్శి వి.పి. మీనన్, రక్షణశాఖ కార్యదర్శి హెచ్. ఎం. పటేల్, హైదరాబాదు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదరి నేడుసంప్రతింపులు జరిపిరి. దక్షిణ ప్రాంత సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ మహారాజశ్రీ రాజేంద్ర సింహాజీ పూనానుండి ఈ మధ్యాహ్నమిచ్చటకువచ్చి, ఈ సంప్రతింపులలో పాల్గొనెను.

ఈ సమావేశములకు పూర్వము బెరార్ రాకుమారుడు బొలారం రెసిడెన్సీలో మిలిటరీ గవర్నరును సందర్శించి, సంభాషించెను.

మీనన్, పటేల్ ఈ సాయంకాలం ఢిల్లీ వెళ్లిపోయిరి. ఈ సంప్రతింపుల ఫలితాంశం ఏమైనా ప్రకటితమైతే అచ్చటినుండే జరుగునని తెలిసినది.

మిలిటరీగవర్నరు 14 వ తేదీన జిల్లాల పర్యటనకు బయలుదేరుచున్నారు. వీరితో పత్రికా విలేఖరులుకూడ వెళ్లెదరు.

కాంగ్రెసుకార్యాచరణ సంఘ సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 12: సంస్థాన కాంగ్రెసు కార్యాచరణ సంఘం, అక్టోబరు 15 న జరుగు కార్యవర్గ సమావేశమునకు ఎజెండా పూర్తితేయుటకుగాను, నేడు సమావేశమగుచున్నది. కార్యాచరణ సంఘంవారి నిర్ణయములు, కార్యవర్గం విచారణకుగాను, సిఫార్సుల రూపంలో నుండగలవని తెలియుచున్నది. పోరాట కాలంలో సంస్థానకాంగ్రెస్‌నుండి తొలగించబడినవారి విషయం ఎజెండాలోని మొట్టమొదటి విషయం. సంస్థాన కాంగ్రెస్ 1947 జూన్ నెల సమావేశంలో చెయ్యబడిన ఆర్థిక తీర్మానమునుసరించి సాంఘిక, ఆర్థిక కార్యక్రమమునకు అతీతమ్ స్వరూపమునిచ్చుట కూడ ఎజెండాలోని మరియొక్క విషయం. అక్టోబరు 15 తర్వాత ఇ సమ్‌గ్రెస్ లో ప్రాథమిక సభ్యులుగా చేరుటకు ప్రజలందరకు అవకాశ మివ్వబడునని తెలియుచున్నది కాంగ్రెస్ సభ్యులుగా చేరుటకు అనేకమంది ప్రజలు ముఖ్యంగా ముస్లింలు దరఖాస్తులు పంపుచుండుటచే యీవిధంగా జరుగగలదని తెలియుచున్నది.

ప్రభుత్వోద్యోగములను స్వీకరించుటలో సంస్థానకాంగ్రెస్ కొన్ని నిబంధనలను ఆమోదించవచ్చును. సంస్థాన కాంగ్రెస్ స్థాయిసంఘ సమావేశమెప్పుడు జరుగునో కార్యవర్గం నిర్ణయించును. పోరాటకాలంలో ఉద్యమమును నడుపు విషయంలో కార్యాచరణ సంఘమునకు పూర్తిగా అధికారము లివ్వబడినవి. అప్పటినుండి కార్యాచరణసంఘం నామినేటు చేసినవారితోనే జిల్లా, తాలూకా కాంగ్రెసు సంఘములు నడచుచున్నవి.

సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం వాయిదా

సంస్థానకాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ముకుందరావు పెడ్గాంకర్, మురళీధరరావు కాత్లేకర్ ఇంకనూ ఖైదునుండి విడుదల కానందున అక్టోబరు 15 న జరుగవలసిన కార్యవర్గ సమావేశం 24 వ తేదీకి వాయిదా పడినది. ఈ విషయం వెల్లడించుచు కాంగ్రెస్ కార్యాలయంవారు నేడుచేసిన ప్రకటనలో, ఔరంగాబాద్ జైలులో ఇంకనూ 200 మంది రాజకీయ ఖైదీలుండిరని, వారు శిక్షలు అనుభవించుచుండిరని తెలుపబడెను. వీరిని త్వరలో విడిచిపెట్టెదరని తెలిసినది.

కార్మికులను సంఘటిత పరిచే ప్రయత్నాలు

హైదరాబాద్ సంస్థానములోని వివిధ రకముల కార్మికులను ట్రేడ్ యూనియన్ పద్ధతిని సంఘటితపరచుటకు, వారు కమ్యూనిస్టుల అభివృద్ధి నిరోధకనాయకత్వములో పడిపోకుండ చూచుటకు బూర్గులరామకృష్ణరావు, హరిశ్చంద్ర హెడా కృషిచేయుచున్నారు. భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హిందూ సోస్ మజ్దూర్ సేవక సంఘముల వారు అహమ్మదాబాదులో ఈఏడాదిజరుగనున్న మహాసభలకు హెడాను ఆహ్వానించిరి. ఇటీవల సనత్‌నగరంలోని ఇనుము, ఉక్కుఫాక్టరీ కార్మికులు సమ్మెచేసే స్థితి తటస్థించినది గాని హెడాగారి జోక్యమువల్ల పరిస్థితి చక్కబడినది.

సంస్థాన కాంగ్రెసు ఏర్పాటు చేసిన శాంతిసమితి సభ్యులు నగరములలోనూ, పరిసరజిల్లాలలోను శాంతి సామరస్యములు నెలకొల్పుటకు శ్రద్ధగా పనిచేయుచున్నారు. పండిత నరేంద్రజీ, రామకృష్ణఘాత్, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, హైదరాబాద్ భవిష్యత్ప్రభుత్వం ఏ ఒక్కవర్గమునకు చెందినదై ఉండదని, కులమత వర్గ వివక్షతలేకుండా ప్రజాసామాన్యానికి చెందినదై ఉండునని స్వామి రామానంద తీర్థ చేసిన ప్రకటననుపునరుద్ఘాటించుచూ, ఎవ్వరి ఆస్తి ప్రాణములకు మెప్పము రాదని హామీ ఇచ్చుచు కలవరమునకు తావలమైన ప్రదేశములలో ప్రచారము చేయుచున్నారు.

గత శుక్రవారమునాడు దక్కన్ ఉర్దూ మేనుజిన్ కార్యదర్శి మౌలానా హుస్సేనీ మెక్కామసీదులో జరిగిన ఒక పెద్దసభలో ఉపన్యసించుచు, ముస్లిములు భీతిహాము చెందవలదని, లోగడచేసిన పాపములకు క్షమింపమని అల్లాను ప్రార్థింపవలెనని బోధ చేసెను.

250 మంది ఖైదీల విడుదల

ఔరంగాబాద్ సెంట్రల్ జైలునుండి గత రెండురోజులలో సుమారు 250 మంది రాజకీయ ఖైదీలు విడుదల చేయబడిరని ఔరంగాబాదునుండి అ. ప్రె. విలేఖరి వ్రాయుచున్నాడు. వీరిలో ముకుందరావు పెడ్గాంకర్, నిజాం రైల్వే ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు కృష్ణదూలె, అ. ప్రె. విలేఖరి టి. ఎస్. నాగరాజారావుగాన్లూడా కలరట.

కొత్త జనాభా లెక్కలు

సంస్థానములో ఎన్నికలు జరుపుటకు ముందు మిలిటరీ గవర్నరు కొత్తగా జనాభా లెక్కలు తయారు చేయించునని తెలియవచ్చినది.

సంస్థాన ఎన్నికల కమిషనరుగ నియమితుడైన ఎం. శేషాద్రి 1941 లో తయారైన జనాభాలెక్కలు ప్రజాపరిషత్తు నెన్నుకొనుటకు పనికిరావని అభిప్రాయపడుచున్నట్లు తెలిసినది. ప్రజాస్వామ్య పద్ధతిని ఎన్నికలు జరగటమే సంస్థానమునకు కొత్త అని, కనుక ప్రజాపరిషత్తుకు సంబంధించిన [illegible] సరిగ్గా జరుగవలసిన దేనని అనుచున్నారు: శాంతి భద్రతలు నెలకొల్పుటతోపాటు కొత్త జనాభా లెక్కలు, కొత్త ఓటర్లపట్టి తయారుచేయుటకూడ జరుగును.

కాందిశీకుల ప్రయాణములకు సౌకర్యములు

నిజాం కాందిశీకులు తిరిగి స్వస్థలములకు వెళ్లుటకు సౌకర్యములు కలిగించు నిమిత్తము సికందరాబాదు, మహబూబునగరములమధ్య ప్రయాణించెడి షటిల్ బండ్లను కర్నూలువరకు 12 వ తేదీనుండి రెండు రోజులపాటు నడపడమునగునని నిజాంరైల్వే వారు ప్రకటించిరి. 15 వ తేదీనుండి సికిందరాబాదు, కర్నూలు, ద్రోణాచలం పాసెంజర్ బండ్లు యథారీతిగా ప్రయాణించును.

నిజాం కాందిశీకులకు వీడ్కోలు

చీరాల, అక్టో 8: నిజాం ప్రాంతములనుండి, రజాకార్ల బాధపడలేక, ఘమారు ఒక సంవత్సరం క్రితం ఈ పూరు వచ్చిన కాందిశీకులు ఫల్లెర్ల లక్ష్మీపతి, సామలవెంకటయ్యగార్లు తిరిగి స్వస్థానములకు వెళ్లుచున్న సమయము పురస్కరించుకొని ఈ పూరి రంగువర్తకుల సంఘము వారు నిన్న కొత్తమాసు రంగనాయకులు సుప్తగారి అధ్యక్షతను సభచేసి వీడ్కోలుసన్మానముగావించిరి. దివ్వెలరాములు, కొత్తమాసు రంగనాయకులుగుప్త, అమరావెంకటసుబ్బయ్య శ్రేష్ఠి, చేబ్రోలు పంచయ్య, కొనకళ్ల నారాయణరావుశ్రేష్ఠి గార్లు తదితర్లు ఉపన్యసించిరి. పెళ్లిపోవుచున్నవారు స్నేహముస్థిరముగ జ్ఞాపకముండునట్లు యీ పూరిలో స్థాపించనున్న గాంధి శిలావిగ్రహ నిర్మాణమునకు సహాయము చేయవలెనని అమరావెంకటసుబ్బయ్యశ్రేష్ఠిగారు విజ్ఞప్తిచేసిరి. లక్ష్మీపతి వెంకటయ్యగార్లు చీరాల రంగువర్తక సంఘము వారు తమయందు చూపిన గౌరవమునకు కృతజ్ఞతతెల్పుచు యిట్లనిరి. మేము నిజాంలో ఏర్పడిన రజాకార్ల బాధలవలన వర్తకము లుమాని యిండ్లువదిలి ప్రాణరక్షణకు మీ పంచల జేరితిమి. మీరు మాకు వసతులు కల్పించి ఆదరించితిరి. అందుకు మేము కృతజ్ఞులము. ఇప్పుడు నెహ్రూ ప్రభుత్వ కటాక్షంవల్ల మా ప్రాంతములలో శాంతి పరిస్థితులు ఏర్పడినవి. తత్ఫలితము గా మేము సంతోషముతో గృహోన్ముఖులమగుచున్నాము. అందుకు మేము అందరము నెహ్రూ పటేల్, రాజగోపాలాచారిగార్లకు తదితర మిలిటరీ అధికారులకు మా వందనములు తెల్పుచున్నాము. మిమ్ము మేము మరువము. మమ్ములనుమీరు మరువకండు. యనుమండ్ర జగన్నాథరావుగారి ధన్యవాదసమర్పణతో సభముగిసినది. తదుపరి అతిథులకు మిత్రులకు అల్పాహారవిందుజరిగెను. ఆరాత్రి నిజాంవర్తకులు వారి వసతిగృహమున చీరాల వర్తకులకు కృతజ్ఞతా సూచకముగా విందు గావించిరి. నిజాంవర్తకులు నేడు పయనమైరి.

రజాకార్ నాయకుని అరెస్టు

ఏలూరు, అక్టోబరు 10: ఇదివరలో వెంకూరు పోలీసు పటేల్‌గా పని చేసిన రజాకార్ నాయకుడు దిలావర్ హుస్సేనును, దాదా అను మరొక రజాకారును నేడు పోలీసుఉద్యోగులు మొన్న రాఘవపురంలో అరెస్టుచేసిరి.

స్వార్థరహితమైన దేశసేవ

వాస్తవమైన పౌరునకు ఉండవలసిన లక్షణాలు

మేజర్ జనరల్ చౌదరి ప్రసంగం

హైదరాబాద్ అక్టోబరు 11: హైదరాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ చౌదరీగారు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో ప్రసంగించుచు పౌరస్వత్వమునకు ముఖ్యాధారములైన క్రమశిక్షణ, నైతికశక్తి, సౌభ్రాతృత్వం సుగుణములు నలవరచు కోవలసిందని విజ్ఞప్తి చేసిరి. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు చౌదరీగారికి స్వాగత పత్రము సమర్పించిరి.

యుద్ధరంగంలో కొంత అనుభవమున్న సైనికుడనని, పరిపాలనా విషయంలో కొంత అనుభవమున్నవాడనని చెప్పుకొనుచు చౌదరీగారు భారత సైన్యమునకు ప్రపంచంలో మంచిపేరున్నదని చెప్పిరి. "దీనిలో అన్ని తెగలవారు, అన్నిమతముల వారు ఉన్నారు. వారు అన్నదమ్ములవలె కలిసి కట్టుగా జీవించినారు. కలిసి గట్టుగానే వీరమరణము నొందినారు. హైదరాబాద్ పౌరులనేకమంది దానిలో సైనికులుగానున్నారు.

ఈ సైన్యం ఏ ప్రాంతంలో పని చేయుటకు వెళ్లినప్పటికీ అక్కడి వారల ప్రశంసలకు పాత్రమైనది. దాని ధైర్యమును, సుశిక్షణను యితర దేశాల సైనికులు మిక్కిలి ప్రశంసించినారు. భారతసైన్యం కీర్తి ప్రవర్తనలవలన పౌరులందరు నేర్చుకొనదగిన కొన్ని పాఠములు గలవని భావించి భారతసైన్యం ప్రసక్తి చేసినాను. పౌరుడనగా ఒక సంస్థానంలో గాని, దేశంలోగాని నివసించుచు కొన్ని హక్కులను కలిగి యుండుట మాత్రమే కాదు. స్వార్థరహితంగా తన దేశంకొరకు పని చేయువాడే వాస్తవమైన పౌరుడు. పిన్నవయస్సులో సుశిక్షణ, నైతికశక్తి, సౌభ్రాతృత్వము మొదలగు మాటలకు అర్థం తెలుసుకొనుట కష్టమవచ్చును. కాని పిన్నవయస్సులో వాటిని అలవరచుకొన్న యెడలనే భవిష్యత్ జీవితంలో వీటిని పూర్తిగా ఉపయోగించుకొనగలడు." అని చౌదరీగారు చెప్పిరి. సంస్థానంలో శాంతిభద్రతల పునరుద్ధరించుటయే తన ప్రథమ కర్తవ్యమనీ, అప్పుడే ప్రజలు తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకొనగలరనీ వారు చెప్పిరి. "ఈ విషయంలో నేను సంస్థాన ప్రజలందరి సహకారమును, కుల, మత, వర్గ వివక్షత లేకుండా, అపేక్షించుచున్నాను. ఈ గురుతర కార్యభారంలో ముఖ్యంగా యువకులు నాకు సహాయపడగలరని ఆశించుచున్నాను. నేటి నా ప్రసంగం నీతి బోధగా నుండిన యెడల క్షమించవలసిందని కోరుచున్నాను. నేను సైనికుడను కాబట్టి, నాదగ్గర కొన్ని గుణములు లోపించినప్పటికీ, సూటిగా మాట్లాడుట, నిజాయతీగా నుండుట అను సుగుణములు మాత్రం కలవని భావించుచున్నాను. ఇవన్నీ నేను సోద్దేశ్యంగా నే చెప్పుచున్నాను." అని చౌధరీగారు తమ ప్రసంగమును ముగించిరి.

ఇంతకుముందు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు రాజా ఉద్దీన్‌గారు ప్రసంగించుచు సంస్థానంలోని క్లిష్ట పరిస్థితుల నుండి గట్టెక్కుటలో మిలిటరీ గవర్నరుగారు ప్రజలకు సహాయపడగలరని విశ్వసించుచున్నానని చెప్పిరి. (స్వ. వి)

సభలు ఊరేగింపులపై నిషేధం

ఔరంగాబాద్ జిల్లా సివిల్ పరిపాలకుడు, దసరా సందర్భమున నేడు ఔరంగాబాదు నగర హద్దులలో సభలు, ఊరేగింపులు నిషేధించెను. రాత్రి 10 గం. నుండి ఉదయం 5 గం. వరకు కర్ఫ్యూ కూడ అమలు జరిపిరి.

మిలిటరీ గవర్నరుకు దసరా శుభాకాంక్షలు

దసరా సందర్భంలో మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ జయంతనాథ చౌదరికి ఆయన ఆత్మీయులు కొందరు శుభాకాంక్షలు తెలిపిరి. అంతకువినా నెహ్రూడెన్సీలో పండుగ వేడుకలేమీ జరుగలేదు. భారతసైనికులు మాత్రము ఉత్సాహంగా, సినిమాలకు పోవుట మొదలగు వేడుకలు జరుపుకొనిరి. హిందువులు ముస్లిములు కలసి ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరు కావలసినదిగ మిలిటరీ గవర్నరుకు ఆహ్వానము లందినవి.

పాకిస్తాన్‌లోని ఏజెంట్ జనరల్ తిరుగు ప్రయాణం

పాకిస్తాన్‌లో హైదరాబాద్ ఏజెంట్ జనరల్‌గా ఉంటున్న ముస్తాక్ అహ్మద్ ఈ వారంలో హైదరాబాద్ తిరిగి వచ్చునని తెలిసినది.

నిజామాబాదులోని నిజాం పంచదార ఫాక్టరీ తిరిగి పనిచేయుచున్నదని, ఇక పంచదార సమృద్ధిగా లభ్యమయి, ధరలు తగ్గునని భావించుచున్నారు.

హైదరాబాద్ ఇంజనీర్ల కోర్కెలు

హైదరాబాద్ ఇంజనీర్ల సంస్థవారు యిటీవల ఒక ప్రత్యేక సమావేశం జరిపి సంస్థానంలోని సమాజ సంపదలను సంపూర్ణంగా వినియోగించుటకుగాను ప్రణాళికలను తయారుచేయుటకు భారతజాతీయ ప్రణాళిక నిర్ణయసంఘ పద్ధతులపై ఒక ప్రణాళిక నిర్ణయ సంఘమును ఏర్పాటు చేయవలసిందని కోరుచు ఒక తీర్మానం తయారు చేసిరి. "గత కల్లోల సమయంలో అనేకమంది ప్రజలకు వృత్తిపోయినది. తిరిగి వీరికి వృత్తి లభించుటకు వీలుగా సంస్థానంలోని వివిధ ప్రాంతాలలో వెంటనే రోడ్ల మరమ్మతులు, ఇండ్ల మరమ్మతులు, వ్యవసాయపనులు మొదలైన సహాయ కార్యములను ప్రారంభించవలెను. ఇండ్లు నష్టపడినవారికి ఇండ్లవసతి కలిగించవలెను. ఈ విషయములో ప్రభుత్వం ఆర్థికంగా అవసరమైన సహాయం చెయ్యవలెను." అని ఇంజనీర్లు కోరిరి. పునర్నిర్మాణ ప్రణాళికలను అమలు జరుపుటకుగాను కార్యవర్గ సమన్వయసంఘము నొకదానిని ఏర్పాటుచేయవలసిందిగా సూచించిరి.

నుడికాడ పోస్టు మెన్ సంఘమునకు 1948-49 సంవత్సరమునకు ఈ ప్పలూరి కృష్ణమూర్తి అధ్యక్షులుగ, జి. వి. శాస్త్రి ఉపాధ్యక్షులుగ పి. వెంకటరత్నం నాగేశ్వరరావు కార్యదర్శి, సహాయకార్యదర్శిగ, వి. లక్ష్మయ్య కోశాధికారిగ ఎన్నికఅయిరి.

భద్రతా మండలిలో హైదరాబాద్ వివాదం

పాకిస్తాన్ వైఖరియెడల సంస్థానవర్గాల విరసన

(స్వకీయ విలేఖరి)

హైదరాబాద్, అక్టోబరు 12: భద్రతా మండలి హైదరాబాద్‌పై జరుగు చర్చలలో పాల్గొనుటకు అభిలషించుచున్నానని సర్ జఫ్రుల్లాఖాన్ తెలియజేయుటను యిక్కడి రాజకీయ వర్గాలు, ముఖ్యంగా నవాబ్ మహా తీవ్రంగా నిరసించుచున్నవి. మజ్లిస్ కేంద్ర సలహాసభ్యుడు ఎన్. కె. హుసేన్ ఒక ప్రకటనచేయుచు, హైదరాబాద్ ఇండియాలుమధ్య గల వివాదం వాస్తవానికి పరిష్కరింపబడినదని, చెప్పెను." కాబట్టి హైదరాబాద్ విషయాలను గురించిన ప్రశ్నేలేదు. ఇక హైదరాబాద్ భవిష్యత్తునకు సంబంధించిన విషయము లన్నిటినీ సంస్థానంలోని హిందువులు, ముస్లింలు వికసనత్యంతో నిర్ణయింపవలసియున్నది. సంస్థాన పరిస్థితులు చక్కబడుచున్న ఈ సమయంలో, మిలిటరీ పరిపాలనాధికారులు నిష్పాక్షిక విధానంతో శాంతి భద్రతలను కాపాడుచున్న యీ సమయంలో యిటువంటి ప్రకటనలు చాల ప్రమాదకరమైనవి. ముస్లింలు యిదివరకే పూర్తిగా మోసపోయినారు. కాబట్టి వారు యిటువంటి ప్రకటనలకు తిరిగి మోసపోకుండా హైదరాబాద్ పరిస్థితులను పరిశీలించి నూతన ప్రజాస్వామికంలో తమ విధ్యుక్త ధర్మమును నిర్వర్తించుటకు పాటుపడవలసిన సమయం అసన్నమైనది." అని హసన్ చెప్పెను.

ఇల్లిందల రామచంద్రరావు రెవిన్యూ కార్యదర్శి

హైదరాబాదు, అక్టోబరు 10: ఇల్లిందల రామచంద్రరావుగారు నిన్న హైదరాబాద్ ప్రభుత్వ రెవిన్యూశాఖ కార్యదర్శి పదవి స్వీకరించిరి. ఇంతవరకు వీరు సైన్యోద్వాసితులకు పునరావాసము కలిగించే ప్రత్యేకోద్యోగిగ పనిచేయుచుండిరి. ఇంతవరకు రెవిన్యూశాఖ కార్యదర్శిగ ఉన్న అబ్దుల్ హమీద్ ఖాన్ సెలవు తీసికొనిరి. ఇక వీరు రిటైరు అయ్యెదరు.

సప్లయిశాఖ కార్యదర్శి బాంకు లెక్కల తనిఖీ

మొన్నటివరకూ హైదరాబాదు ప్రభుత్వ సప్లయిశాఖ కార్యదర్శిగ ఉండిన రజి ఉద్దీన్ అహమ్మద్ తాలూకు బాంకు లెక్కలను సివిల్ పాలకవర్గం తనిఖీచేయుచున్నట్లు తెలిసినది. ఇతనిని ఈమధ్యనే సస్పెండుచేసిరి.

కొత్త [illegible] అనిపించుటకు నిర్మాణాత్మకమైన చర్యలు అవసరం

దూరప్రాచ్యంలో ప్రబలిన అరాచకంపై కామన్వెల్తు ప్రధానుల చర్చలు: బెవిన్ సమీక్ష

లండను, అక్టోబరు 12: ఆసియాఖండమంతటా, అనగా సమీప, మధ్య, దూరప్రాచ్య దేశాలలో విపరీతంగా విజృంభించే కమ్యూనిజమును నిర్మాణాత్మకమైనదృష్టితో ఎదుర్కొనవలసి గాని, నిరంకుశంగా విధ్వంసంచేయుటకు ప్రయత్నించ కూడదని, నేడు లండనులో కామన్వెల్తు సమావేశమునకు హాజరైన అధినివేశ ప్రధానులు, వారి ప్రతినిధులు చర్చల సందర్భములో ఉద్ఘాటించిరి.

వివిధములైన అనేకసమస్యలమీద జరిగిన ఈ చర్చలలో తూర్పు మెడిటరేనియన్ రాజ్యాలనుండి జపానువరకూ గల విశాల భూఖండపు సమస్యలు చర్చింపబడినవి. స్థానికస్థితి గతులలో అభివృద్ధికలిగించుట, ప్రజలకు మరికొంత స్వయం నిర్ణయ హక్కునిచ్చుట, ట్రేడ్‌యూనియన్ విధానమును ప్రోత్సాహపరచుట మున్నగు పద్ధతులద్వారా కమ్యూనిజమ్‌వ్యాప్తి నరికట్ట వచ్చునని సభికులు ముఖ్యమైన ప్రతిపాదనలను గావించిరి. చర్చలలో మలయా కెక్కువ ప్రాధాన్యత ఈయబడినది.

నేటి చర్చలలో కామన్వెల్తు రక్షణ సమస్య రాలేదు. అంతర్జాతీయ పరిస్థితులు అనే శీర్షికక్రింద జరుగవలసిన రెండు ప్రత్యేక చర్చలలో నేటి కమ్యూనిజమ్ చర్చ మొదటిభాగము. దీనిని బ్రిటిషు జాతీయ దేశికమంత్రి ఎర్నెస్టు బెవిన్, ప్రారంభించి, ఒకగంటపైగా ప్రసంగించెను.

కార్యక్రమములో ఒక ప్రధానాంశము-మలయాలోని పరిస్థితులపై బ్రిటిషులోకమిషనర్-జనరల్ మాల్కమ్ మెక్డొనాల్డుతెయారుచేసిన నివేదిక. ఇది 15 నిమిషములు పట్టినది.

మలయాలో కమ్యూనిస్టుల బలము, ప్రభుత్వమునకు విప్లవకారులు చేసే సవాలు అంచనావేసి మెక్డొనాల్డు తన నివేదికలో వెల్లడించెను.

నేటి చర్చల్లో, ఇండియా పాకిస్తాన్, సింహళం, ఈజిప్టు, గ్రీసు, టర్కీ, మధ్యప్రాచ్య అరబ్ రాజ్యములు, పాలస్తీనా పర్షియా, బర్మా, మలయా, జపాను, పూర్వపు ఇటాలియన్ వలసలు కొన్ని, తుది గుగా చర్చింపబడినవి.

కమ్యూనిజము నణచుటకు నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోవలెనే గాని నిర్దాక్షిణ్యమైన కఠిన చర్యలు తీసుకోకూడదని సమావేశమ్లో ప్రతి వారూ పదే పదే హెచ్చరించిరి.

జపానుతో ఇక కాకుదరవలసి యున్న సంధిని గూర్చి సభికులు పరస్పరరాయిస్రాయములను తెలిసికొనిరి. ఈ సంధితో కామన్వెల్తులోని చాల దేశములకు ముఖ్యముగా తూర్పు వైపున్న వానికి సంబంధమున్నది. కాని ఇటువంటి పెద్ద సమస్యలపై ఎట్టి తీర్మానములు చేయుటకూ ప్రస్తుత సమావేశమున కధికారము లేదు.

సభకు హాజరైన ఏడుగురు ప్రధాన మంత్రులు చర్చలలో పాల్గొని, ముఖ్యముగా తమతమ దేశములకు సంబంధించిన సమస్యల నెత్తుకొని ప్రసంగించిరి. దక్షిణ రోడేషియా ప్రధాని సర్ గాడ్ఫ్రే హ్యూగిన్స్ అస్వస్థతగా నుండుటచే సభకు హాజరుకాలేదు.

నేటి చర్చలలో కామన్వెల్తును గూర్చి ఏమీ ప్రస్తావనలు జరుగలేదు. కెనడా ప్రధాన మంత్రికి ఒదులుగా రాబోయే ప్రత్యేక ప్రతినిధి లండనుకు చేరుకున్న పిదప కామన్వెల్తు పై సంభాషణలు జరుగును.

మధ్యాహ్న సమావేశమును ముగించుచు బెవిన్, చర్చలలో వచ్చిన ముఖ్యాంశములన్నిటినీ తెలుపుచు ఉపన్యసించెను.

నిన్నటిసభలో ప్రపంచ ఆరిక సమస్యలనుగూర్చి సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ చేసిన సమీక్షపై రేపటిసభలో చర్చలు జరుగును. రేపు మధ్యాహ్నంకూడా సర్వసభ్య సమావేశం జరిగే సూచనలు, ఏర్పాట్లు ఇంతవరకూ కానరాలేదు. అందుచేత, బహుశా ప్రధాన మంత్రులు వేరేవేరే కలుసుకొని తమ అధినివేశములకు సంబంధించిన పరస్పర సమస్యలనుగూర్చి సంప్రదించుకొందురేమోనని ఊహించవలసి యున్నది.

ప్రస్తుత లండన్ సమావేశమునకు హాజరైన ప్రముఖులు సర్వసామాన్యమైన కామన్వెల్తు సమస్యలనుకంటే, ప్రత్యేక అంతరధినివేశ సమస్యనే ముఖ్యముగా చర్చించుటకు ఈ అవకాశము నుపయోగించుకొందురేమో యని కూడ ఊహింపబడుచున్నది.

ఇండియా, పాకిస్తాన్‌లకు సంబంధించిన ఉభయసమస్య లనేకమున్నవి. దక్షిణాఫ్రికాలో భారతీయుల సమస్య ఉండనే ఉన్నది. కాని ఇట్టి విషయాలపై ఆయా దేశనాయకులమధ్య ఇనివరకే సంభాషణ లేమీ జరిగినట్లు సూచనలు తోచుటలేదు.

ప్రధాని అట్లీ గవాక్షమైన డానింగు స్ట్రీటులు నం. 10 నుండి నేటి సభా కార్యక్రమముపై ఈ క్రింది ప్రకటన వెలువడినది.

"కామన్వెల్తు ప్రధానులు నేడు రెండు సార్లు సమావేశమై, అంతర్జాతీయ పరిస్థితిని, ముఖ్యముగా మధ్య, దూరప్రాచ్య సమస్యలనుగూర్చి చర్చించిరి. బ్రిటిష్ విదేశాంగమంత్రి చర్చలను ప్రారంభించెను. దూరప్రాచ్య బ్రిటిష్ కమిషనర్-జనరల్ మలయా పరిస్థితిని వివరించెను. కామన్వెల్తు దేశాల ప్రతినిధులంతా చర్చలలో పాల్గొన్నారు. అంతర్జాతీయ పరిస్థితిపై జరుగవలసిన చర్చలు తరువాత సభలలో జరుగును.

కెనడా నుండి ఈ సమావేశములో పాల్గొనుటకు సెంట్ లారెంట్ వచ్చుచున్నాడన్న వార్తకు ప్రధానులు తమ హర్షమును ప్రకటించిరి.

ఫ్రెంచిమార్షల్ స్మట్సు తనపుత్రుని గోల్పోయినందుకు సభవారు సంతాప సందేశమును పంపించిరి." అని ప్రకటన పాఠము.

మదరాసు రేడియో

అక్టోబరు 15 శుక్రవారం

మదరాసు (2)

ఉ॥ 7-0 స్వాగతం. 7-10 తెలుగు వార్తలు. 7-30 వి ఎ. లలిత పాట. 8-0 ఇంగ్లీషువార్తలు. 8-30 టి. ఆర్. వి. రాఘవులు క్లారియొనెట్. 12-0 హైస్కూళ్లకు (అరవం) 1-0 మదర్ నిగచి. 1-30 ఇంగ్లీషువార్తలు. 2-5 తెలుగువార్తలు. 2-15 హైస్కూళ్లకు ఇంగ్లీషులో. 4-0 ప్రాథమిక పాఠశాలకు ఇంగ్లీషు. 5-30 మైసూరు ఎస్.రత్నమ్మ పాట. 5-46 ఇంగ్లీషు వార్తలు. 6-10 స్థానికవార్తలు. 6-30 గ్రామస్తుల కార్యక్రమం. తరంగము-కోతల రాయుడు, గూపకం. మన దేశములో మిరపకాయల సేద్యము ప్రసంగం. రామదాసు భజన. విశేషాలు. 7-15 తెలుగు వార్తలు. 7-30 ఇడ్ ఉజుకోలో - తెలుగు ప్రసంగం. 7-45 జనారోగ్యశిక్షణ కన్నడ ప్రసంగం. 8-0 అరవ నాటకం. 8-30 కౌసల్య రామకృష్ణరెడ్డిగారి వీణ. 9-0 ఇంగ్లీషువార్తలు. 9-15 విశ్వవిద్యాలయములకు. 9-40 శ్రోతలు కోరినవి. 10-0 ఎంకిపాటలు - ఇతరవేళలందు రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 13.

చేరుసెనగ: (582 పౌ 1-8 ఎక్సలోస్తాగిడ్డంగులు) సుమీరా (సల్ఫుటాక్సుతో సహా) బజారు (పాతది) రు. 146-8-0
ఆఫీసువద్ద రు.

చేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (టాల్‌బోల్)
(సల్ఫుటాక్సుతోసహా) రు. 302-0-0
(గ్యారంటీ)
ఆముదం బజారుడెలివరీ ఎక్సుపెల్లర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు కలది రు. 335-0-0 340-0-0

పొంగాయనూనె
(89 పౌను గల డబ్బా) రు. 30-8-9
31-4-9

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డు కొమ్ము సల్ఫుటాక్సుతో సహా రు 76-8-0 పెట్లా బంగారు తులం 115-4-0 నూపబంగారు 113-0-0, సీమవెండి తులం 100-8 (రేడీ) 178-0-0 తులం వెండి 1-13-0.

పంచదార

"కాన్పూరు" (2 అందరు) రు. 110-10-0
113-0-0

కావలెను

నిడుబ్రోలు, అప్పికట్ల (గుంటూరుజిల్లా) లో మా ఆంధ్రదైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి స్వంతభాగ్యగతిపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

మేనేజరు.
ఆంధ్రపత్రిక.



ULTRA ENGINEERING CO.,
172/8, Madhusudan Pal
Chowdhury Lane.
HOWRAH.

మేము చెబుకు గానుగలు అన్ని సైజులలోను తయారుచేయుదుము. అన్ని విడిభాగముల స్టాకులు ఎల్లపుడు సిద్ధముగా నుండును.

స్టేన్సు కంపెనీవారి తేయాకులయొక్క

Stanes
TEAS

అహ్లాదకరమైన పరిమళమే వాటిని అన్నిచోట్లనూ అభిమాన పాత్రములుగా చేయుచున్నది.

బేబీ బ్రాండ్ పొడి 1/8, 1/4, 1/2, 1 పౌనుల ప్యాకెట్లలో దొరకును.



స్టేన్సువారి తేయాపప్పు 1/8, 1/4, 1/2, 1 పౌనుల ప్యాకెట్లలో దొరకును.

స్టేన్సు కంపెనీకు వారైన ఉదహరింపబడినవియే గాక ఎత్తయిన నీలగిరి శిఖరాలపై పెంచిన తేయాకున్నూ, బి. ఓ. పి. యున్నూ, పెకో సౌచాంగ్ తేయాకులు పొడియున్నూ చిల్లరగా 20, 40, 50 పౌనుల పొట్లములలో సప్లయిచేయబడుచున్నది.

పూర్తి వివరములకై దయచేసి ఈ క్రిందివారికి వ్రాయుడు:

ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్
(మేనేజింగ్ ఏజెంట్లు: టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ

గంటల పంచాంగం

సర్వధారి సం॥ ఆశ్వ॥ శు॥ ద్వాదశి
1948 సం॥ అక్టో॥ 14 గురువారం
సం॥ ద్వాదశి రా 1.48 వరకు రా 9.7 వర్జ్యం రా 4-17 వ
శు॥ త్రయో॥ అక్టో॥ 15 శుక్రవారం
శు॥ త్రయో॥ రా 4.2 పూర్వా రా 11-59 శే వర్జ్యం ఉ 6-9 వ.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ ఆశ్వ॥ శు॥ ద్వాదశి
గురువారం

చరిత్రాత్మకమైన నిర్ణయము

దుండగీండ్ర దురాక్రమణనుండి రక్షింపబడుటకు గాను నవవత్సరము క్రితము కాశ్మీర్ భారతయూనియన్‌లో తాత్కాలికముగ చేరినది. ఇపుడు శాశ్వతముగ చేరినట్లుగ కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యవర్గము నిర్ణయించినది. ఆ నిర్ణయమును కాశ్మీర్ ప్రజాప్రతినిధుల ప్రత్యేకమహాసభ సమావేశము ధ్రువపరచినది. షేక్ అబ్దుల్లా చెప్పినట్లు ఈ నిర్ణయము ఒక కాశ్మీర్ ప్రజలకేగాక, ఇతరులకుకూడ అత్యంతప్రాధాన్యమైనది. ఇది చరిత్రాత్మక మగు నిర్ణయము.

కడచిన సంఘటనల ననుసరించి, ఈ నిర్ణయమునకు రాక కాశ్మీరు ప్రజలకు గత్యంతరము లేదు. దుండగీండ్రను తరిమివేసి, రాష్ట్రమంతటిలో శాంతి, భద్రతలు నెలకొల్పిన పిమ్మట భారతయూనియన్‌లో చేరు విషయ నిర్ణయము భారతప్రభుత్వము ప్రజలకు వదలదలచినది. ఆ సంకల్పమునే దురాక్రమణనుండి రక్షించుకు యూనియనులో కాశ్మీర్‌ను చేరుటకుగా కాశ్మీర్ ప్రజలు నిర్ణయించినట. కాశ్మీర్ ప్రజలు స్వీకరించి వారి పంపి దురాక్రమణ కొరకు పంపిన పాకిస్థాను అవలంబించిన ఖరీదులో భారతప్రభుత్వము భగ్నమై పోయినది. ఇప్పటికీ అనేకులున్నూ ఐక్యరాజ్యసమితి యుద్ధవిరమణ ప్రతిపాదనను పాకిస్థాను ఎప్పుడైతే అంగీకరించినదో, మొన్న సర్వస్థాన మహాసభ తీర్మానము చేసినట్లు ప్రజాస్వామ్యానుసరించి, కాశ్మీర్ పరిస్కార మొనర్చు విషయము నిర్ణయము లేదట. కాశ్మీర్‌ను శేవ బలముతో ఆక్రమించు పట్టు వ్యక్తమైనది. కాశ్మీరు యుద్ధవిరమణ ప్రతిపాదనను పాకిస్థాను అంగీకరించకపోయిన బాధ్యత పాకిస్థానుపైనే వేసినది. యుద్ధముద్వారానే వ్యవహారము తేల్చదలచినపుడు ఇక ఇతర ప్రత్యామ్నాయ పద్ధతినిగూర్చి ఆలోచించుట ప్రయోజనము లేదు. ఇప్పటివరకు స్వరక్షణ విధి పాటించినట్లుగ యూనియనులో చేరిన కాశ్మీరు, ఇకపై కూడ చేరుటచేత ఎగ్వాంతరము లేదు. ఇప్పటి భారతప్రభుత్వము కాశ్మీరు యూనియనులో చేరుటకు అంగీకరించుట మాత్రము కాదు. కాశ్మీరు ప్రజల ఆకాంక్షను గౌరవించి, కాశ్మీర్ ప్రజలు కోరినట్లు వారి రక్షణ బాధ్యత వహించి, వారి రక్షణకు సైన్యములను పంపి, వారి రక్షణ కొరకు పాటుపడుచున్నది. ఇదివరకే కాశ్మీర్‌ను దురాక్రమణనుండి రక్షించుట కంకణము కట్టుకొనినది. ఇపుడు ఆ నిశ్చయము మరింత బలపడగలదు. కాశ్మీర్ లేనిది తాము మనలేమని పాకిస్థాన్ వాదించును. రక్షణమంత్రి ప్రకటించినట్లు దాని కెవరేమి చేయగలరు? కాశ్మీర్ వ్యవహారము పరిష్కారము కానంతవరకు ఉభయ అధినివేశములు మధ్య స్నేహసంబంధములు నడవ అసాధ్యమని పాకిస్థాన్ ప్రకటించినది. ఇదివరకే ఇబ్బందులు తొలగి అన్ని విధముల సహాయపడ వలసినదని కోరినది. మహాసభ నిర్ణయమును కేవలము సంస్థానములో ఏదో ఒక రాజకీయపక్షము చేసినట్లు పరిగణించుటకు వీలులేదు. అది షేక్ అబ్దుల్లా కొంతమందిని పోగుచేసి ఏర్పరచిన సభకాదు. ఏకరాజకీయపక్ష సమావేశముకాదు. ఆ సమావేశమున కార్మికసంస్థల ప్రతినిధులు, యునకసంఘ ప్రతినిధులు అనేకులు పాల్గొనిరి. శత్రు ఆక్రమిత ప్రాంతమునుండి అనేకమంది రహస్యముగ తప్పించుకొనివచ్చి సభలో పాల్గొనిరి. ఈ మహాసభ నిర్ణయమును ప్రజేచ్ఛగా మెంచిన, అందు అతిశయోక్తి అనునది ఏమాత్రము లేదు. దానిని కాశ్మీర్ ప్రజ అంతిమ నిర్ణయముగానే పరిగణించవలసియున్నది. పాకిస్థాన్ అవలంబించిన దౌర్జన్య దురాక్రమణ పంథాను బట్టేగాక, తమ నవ్యతత్వమును నమ్మి, మతతత్వమును, అభివృద్ధి నిరోధక శక్తులను ఆధారముచేసికొనిఏర్పడిన పాకిస్థానులో కాశ్మీర్ ప్రజచేరజాలరు హైదరాబాదులోసార్వజనీనరాజ్య మేర్పడనున్నట్లే కాశ్మీర్‌నందు కూడ ఏర్పడవలసియున్నది. ఆ సిద్ధాంతము ననుసరించి భారతయూనియన్ నందే చేరవలసియున్నది. మహాసభ తీర్మానము త్వరపడి చేసినదికాదు. సమస్యనంతను దీర్ఘముగ చర్చించియే ఈ నిర్ణయమునకు వచ్చిరి.

మహాసభ నిర్ణయము భారతప్రభుత్వచర్యను విమర్శించిన విదేశీయులందరికీ కనువిప్పుగ నుండవలెను. ఐక్యరాజ్యసమితి సంఘము సమితికి తన నివేదికను నివేదింపనున్నది. కాశ్మీర్ ప్రజ భారత ప్రభుత్వ అండనున్నట్లు సమితి సభ్యులు ఇపుడైననుగ్రహించెదరని ఆశించుచున్నాము. ముఖ్యముగా బ్రిటిషు టోరీలకు ఇది గుణపాఠముగ నుండవలెను. అధినివేశ ప్రధానుల సమావేశము జరుగుచున్న సమయమున ఈ రీతిగ జరుగుట ఉచితముగనున్నది. పాకిస్థానుకు దురాక్రమణ వాంఛ తప్ప ప్రజాబలము లేదని వారికి విదితము కాగలదు. లండనులో నెహ్రూ, లియాకతాలీలను సమావేశపరచి సంప్రతింపులు నడుపవలెననువారు ఈ అంశమును గమనించవలసి యున్నది. ఏది ఏమైనప్పటికి కాశ్మీరు విషయమున పాకిస్థానుకు లొంగుట అనునది అసంభవమని ప్రధాని పండిత నెహ్రూ తెలియజేసెను. పాకిస్థానుకు చెందినవారైనా, మరెక్కడివారైనా సరే దండయాత్రను చేయువారందరిని తరిమివేయదలచితిమని రక్షణమంత్రి ప్రకటించెను. కాశ్మీరులో అంగుళము నేలను విడువమని ఉపప్రధాని సర్దార్ పటేల్ ఉద్ఘాటించెను. కాశ్మీర్ ప్రజ శాశ్వతముగ యూనియన్‌లో చేరి భారతదేశ అంతర్భాగముగా నుండుటకు నిర్ణయించిరి. సైనికబలమును మరింత ఎక్కువచేసి శత్రువులను క్రమముగ వెడలగొట్టవలెనని విజ్ఞప్తి చేసిరి. భారతదేశము ఇదివరకే కాశ్మీర్‌ను దురాక్రమణనుండి రక్షించ కంకణము కట్టుకొనినది. ఇపుడు ఆ నిశ్చయము మరింత బలపడగలదు. కాశ్మీర్ లేనిది తాము మనలేమని పాకిస్థాన్ వాదించును. రక్షణమంత్రి ప్రకటించినట్లు దాని కెవరేమి చేయగలరు? కాశ్మీర్ వ్యవహారము పరిష్కారము కానంతవరకు ఉభయ అధినివేశముల మధ్య స్నేహసంబంధములు నడవ అసాధ్యమని పాకిస్థాన్ ప్రకటించినది. ఇదివరకే ఇబ్బందులు తొలగి అన్ని విధముల సహాయపడ వలసినదని కోరినది. మహాసభ నిర్ణయమును కేవలము సంస్థానములో ఏదో ఒక రాజకీయపక్షము చేసినట్లు పరిగణించుటకు వీలులేదు. అది షేక్ అబ్దుల్లా కొంతమందిని పోగుచేసి ఏర్పరచిన సభకాదు. ఏకరాజకీయపక్ష సమావేశముకాదు. ఆ సమావేశమున కార్మికసంస్థల ప్రతినిధులు, యునకసంఘ ప్రతినిధులు అనేకులు పాల్గొనిరి. శత్రు ఆక్రమిత ప్రాంతమునుండి అనేకమంది రహస్యముగ తప్పించుకొనివచ్చి సభలో పాల్గొనిరి. ఈ మహాసభ నిర్ణయమును ప్రజేచ్ఛగా మెంచిన, అందు అతిశయోక్తి అనునది ఏమాత్రము లేదు. దానిని కాశ్మీర్ ప్రజ అంతిమ నిర్ణయముగానే పరిగణించవలసియున్నది. పాకిస్థాన్ అవలంబించిన దౌర్జన్య దురాక్రమణ పంథాను బట్టేగాక, తమ నవ్యతత్వమును, అభివృద్ధి నిరోధక శక్తులను ఆధారముచేసికొనిఏర్పడిన పాకిస్థానులో కాశ్మీర్ ప్రజచేరజాలరు హైదరాబాదులోసార్వజనీనరాజ్య మేర్పడనున్నట్లే కాశ్మీర్‌నందు కూడ ఏర్పడవలసియున్నది. ఆ సిద్ధాంతము ననుసరించి భారతయూనియన్ నందే చేరవలసియున్నది. మహాసభ తీర్మానము త్వరపడి చేసినదికాదు. సమస్యనంతను దీర్ఘముగ చర్చించియే ఈ నిర్ణయమునకు వచ్చిరి.

మహాసభ నిర్ణయము భారతప్రభుత్వచర్యను విమర్శించిన విదేశీయులందరికీ కనువిప్పుగ నుండవలెను. ఐక్యరాజ్యసమితి సంఘము సమితికి తన నివేదికను నివేదింపనున్నది. కాశ్మీర్ ప్రజ భారత ప్రభుత్వ అండనున్నట్లు సమితి సభ్యులు ఇపుడైననుగ్రహించెదరని ఆశించుచున్నాము. ముఖ్యముగా బ్రిటిషు టోరీలకు ఇది గుణపాఠముగ నుండవలెను. అధినివేశ ప్రధానుల సమావేశము జరుగుచున్న సమయమున ఈ రీతిగ జరుగుట ఉచితముగనున్నది. పాకిస్థానుకు దురాక్రమణ వాంఛ తప్ప ప్రజాబలము లేదని వారికి విదితము కాగలదు. లండనులో నెహ్రూ, లియాకతాలీలను సమావేశపరచి సంప్రతింపులు నడుపవలెననువారు ఈ అంశమును గమనించవలసి యున్నది. ఏది ఏమైనప్పటికి కాశ్మీరు విషయమున పాకిస్థానుకు లొంగుట అనునది అసంభవమని ప్రధాని పండిత నెహ్రూ తెలియజేసెను. పాకిస్థానుకు చెందినవారైనా, మరెక్కడివారైనా సరే దండయాత్రను చేయువారందరిని తరిమివేయదలచితిమని రక్షణమంత్రి ప్రకటించెను. కాశ్మీరులో అంగుళము నేలను విడువమని ఉపప్రధాని సర్దార్ పటేల్ ఉద్ఘాటించెను. కాశ్మీర్ ప్రజ శాశ్వతముగ యూనియన్‌లో చేరి భారతదేశ అంతర్భాగముగా నుండుటకు నిర్ణయించిరి. సైనికబలమును మరింత ఎక్కువచేసి శత్రువులను క్రమముగ వెడలగొట్టవలెనని విజ్ఞప్తి చేసిరి. భారతదేశము ఇదివరకే కాశ్మీర్‌ను దురాక్రమణనుండి రక్షించ కంకణము కట్టుకొనినది. ఇపుడు ఆ నిశ్చయము మరింత బలపడగలదు. కాశ్మీర్ లేనిది తాము మనలేమని పాకిస్థాన్ వాదించును. రక్షణమంత్రి ప్రకటించినట్లు దాని కెవరేమి చేయగలరు? కాశ్మీర్ వ్యవహారము పరిష్కారము కానంతవరకు ఉభయ అధినివేశముల మధ్య స్నేహసంబంధములు నడవ అసాధ్యమని పాకిస్థాన్ ప్ర

హైదరాబాదు చరిత్రలో ఉజ్జ్వలమైన అధ్యాయం

మిలిటరీ గవర్నరు సేవాప్రశంస

బీరారు రాకుమారుని అభినందన

హైదరాబాదు, అక్టోబరు 12: బీరారు రాకుమారుడు హైదరాబాదు మిలిటరి గవర్నరుమేజర్ జనరల్ జె. ఎన్. చౌధరీగారి గౌరవార్థం మొన్నరాత్రి విందుచేసిరి. ఆ సందర్భంలో ఆయన యిట్లు ప్రసంగించెను. "చౌధరీగారు నేను చిరకాలమిత్రులమన్న విషయం మీలో చాలమందికి తెలిసినదే. ఒక సందర్భంలో వారు నేను 7 వ ఆశ్వికదళంలో పనిచేసినాము. కొన్ని సంవత్సరములకిందట వీరు సికిందరాబాదులో సాంకేతిక సహాయత్వము, సౌజన్యము అనేకమంది నాకర్పించినది. అనేకమందికి స్నేహితులైరి. హైదరాబాద్ పరిస్థితులను బాగుగా ఎరిగి ఉన్న మిలిటరీ గవర్నరుచే సంస్థానంలో శాంతి భద్రతలు పునరుద్ధరింపబడుటతో హైదరాబాద్ చరిత్రలో ఉజ్వలమైన అధ్యాయం ప్రారంభమైనది. వారికి హైదరాబాదీయులన్న విశేష అభిమానం. వారు సంస్థానంలోని ప్రజలనందరను హెచ్చుతగ్గులులేకుండా ధనికులు, పేదలు అను తారతమ్యం లేకుండా పరిపాలించుచున్నారు. వారి దీర్ఘ ఆయురారోగ్యములను ఆకాంక్షించవలసిందిగా మిమ్ము కోరుచున్నాను." ఈ విందునకు దాదాపు 50 మంది సివిల్, మిలిటరీ ఉద్యోగులు హాజరైరి. వారిలో నవాబ్ బలవంత్‌జా బహదూర్, జనరల్ బిల్కిన్‌సన్, ప్రధాన సివిల్ పరిపాలనాధికారి డి. ఎస్. భాట్లై, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఏ. వి. పాత్రో, జనరల్ ఎల్ ఎద్రూస్, నవాబ్ మంజూర్ జంగ్ గార్లు ముఖ్యులు.

జనరల్ చౌధరీగారు ప్రసంగించుచు తన 20 సం. ల సైనిక అనుభవంలోనూ సుఖప్రదమైన 5 సం. లను హైదరాబాద్‌లో గడిపివానని చెప్పిరి." ఆకాలంలోనే నాకు యిక్కడ అనేకమంది స్నేహితులైరి. అప్పుడే సంస్థాన ఆంతరంగిక విషయాలను తెలుసుకున్నాను. వీటి ఉపయోగాలు యిప్పుడు కనుపించుచున్నది." అని చౌధరీగారు చెప్పిరి.

బర్మా బ్రిటనుల స్టెర్లింగు వినిమయపు టేర్పాట్లు

రంగూను, అక్టోబరు 12: బర్మా యూనియను ప్రభుత్వ ప్రతినిధులును, బ్రిటిషు రాయబార ప్రతినిధులును చేసిన చర్చల ఫలితముగా ఈ క్రింది ఏర్పాటు జరిగెను. 1948 ద్వితీయార్థములో బర్మా, తాను స్వయముగా ఆర్జించుకొన్న స్టెర్లింగు ధనముకొరకు, స్టెర్లింగు ప్రాంతపు కేంద్రనిధి నుండి తన అక్కరల నిమిత్తము 20 లక్షల పౌనులవరకు వాడుకొనవచ్చునని నిర్ణయము జరిగెను. బర్మా బ్రిటిషు ఆధిపత్య రాజ్యము కానప్పటికి, స్టెర్లింగుప్రాంత సభ్యత్వము కలిగి, స్టెర్లింగు సౌకర్యములలో భాగమునకు అర్హత కలిగి ఉన్నది. స్టెర్లింగు ప్రాంతమునకు చెందిన స్టెర్లింగు డాలరు సౌకర్యములను ప్రాంత సభ్యులు సాధ్యమైనంత బాధుపుగా వినిమయము చేయుటకుగాను చర్చలు కొన్ని మాసముల నుండియు జరిగినవి. ఇండియా పాకిస్థాను మొదలైన రాజ్యములకు బ్రిటనుతో మరతులు కుదిరి, ఇంతకాలములో ఇంత వాడుకొనునట్లు ఆమోదించబడెను.

ఈ ఏర్పాటు గురించి రాయిటరు ఆర్థిక ప్రవీణు డిట్లు వ్యాఖ్యానించుచున్నాడు: కేంద్రనిధినుండి బర్మాకు ఆరు నెలలుగానూ 20 లక్షల పౌనులిచ్చుటలో బర్మాకు కొంత ప్రత్యేకత చూపబడినది. మొదటి ఆరు నెలల కాలములో బర్మా ఈ నిధి నుండి సుమారు 5 లక్షల పౌనులు తక్కువ వ్యయముచేసి యుండెను. బ్రిటను బర్మాకిచ్చి ప్రత్యేకతచూపుటకు అనేక కారణములు లూహించబడుచున్నవి. బర్మా లియ్యము నెనుమతిచేయుటకు ప్రోత్సహించబడినదో స్టెర్లింగుప్రాంత దేశములకు, ప్రత్యేకించి ఇండియా మలయాలకు, సౌకర్యము కలుగును. ఆగ్నేయ ఆసియాలో రాజకీయాందోళన ఎట్లున్నను వియ్యమునిస్థితి బాగున్నది. ఇతరధాన్యములు దిగుమతిచేసికొనుటకు బదులు వియ్యము ఎగుమతిచేసినచో డాలర్లు ఆదాకానవు. మరియొక కారణము: బర్మాలో శాంతిస్థాపకు ప్రోత్సాహ మివ్వవలసి యున్నది.

స్టెర్లింగు ప్రాంతమునగల ఇతరదేశములు పనిచే, నగరు వ్యాపారదేశములనుండి అవసరసామగ్రి తెచ్చుకొనుటకు స్టెర్లింగు కేంద్రనిధి వినియోగించుహక్కు బర్మాకు గలదు. కాని ఈవిషయమై సాధ్యమైనంత పొదుపుతో వ్యవహరించుటకు అన్ని దేశములు ఒప్పుకొనియున్నవి. ఏలనగా స్టెర్లింగు బాహ్యమధ్యగల వినిమయపు చేయుటకు స్టెర్లింగుప్రాంతములోనున్న అన్ని దేశములు ఇచ్ఛయుకును అప్పివ్వవలయు.

ఈ కారణముచేతనే, బర్మాలో ఉండిన బ్రిటిషువర్తకులు ప్రత్యేకపక్షపాతమును, ఈ ఏర్పాటులకు సాధ్యము కాలేదు. కేంద్రనిధినుండి తన అవసరములకు కొన్ని న్యాయముగా పొందినానుటకు ప్రతి స్టెర్లింగుప్రాంత దేశమునకున్నా అధికారమున్నప్పటికి, ప్రభుత్వకారము చేయబడిన ఆర్థికిగాను పరిహారము ఇచ్చుకొనే న్యాయమైన హక్కుకూడ ప్రతిదేశమునకు కలదు. ఈ రెంటి నీ సమన్వయించుట సాధ్యముకాదు.

నెహ్రూ [illegible]

[illegible]

కడచిన యీ సంవత్సరములన్నింటిలో భారతదేశమందు మే మహత్కార్యము జరిగినను అది కేవలము ఒకరిద్దరు వ్యక్తుల ప్రతిభా ప్రదర్శనమాత్రమే కాదు. దానివెనుక విశేష ప్రజాబాహుళ్యముయొక్క కర్మశక్తియనులు నిలచియున్నవి. వ్యక్తులకు ప్రాధాన్యత నిచ్చి మాటాడుట మన అలవాటు. మహాత్ముని వంటి మహనీయుల విషయమున మనమట్లు చేయకచ్చును. భారత స్వాతంత్ర్యమునకు ఆయన ప్రతిచిహ్నమునూ త్రమే కాదు, అభినవ భారతమును, నిర్మించి, పెంపొందించిన భారతపితా. ఇట సామాన్యుడైన ఇతరుల నవ్వనీ ఆ[illegible] యెత్తిరూపి పొగడుట, మంచిపనిగాదు. మనస్వార్థిగా ఈ విషయమును చెప్పుచున్నాను. భారతి స్వాతంత్ర్య సంగ్రామము నందు నా సేవకూ ఉన్నది.

కాని అనుపమాద్యోగమునందు నా పాత్ర అత్యల్పము. ఆమహా యజ్ఞమునందు అనేక మంది మహనీయుల త్యాగములున్నవి. కొందరి నామములు మీరు విని యుందురు. అజ్ఞాన వీరులుగా నుండిపోయిన వారింకనూ యెందరో యున్నారు.

కొన్ని ప్రత్యేక పరిస్థితులను బట్టి, నా పేరు పదేపదే బయట వినిపించుట కవకాశములున్నవి. లేదా నన్ను నేను ప్రదర్శించుకొనుటకు, నాకు కొన్ని తేలివితేటలున్నవనవచ్చును.

"కనుక కడచిన భారత చరిత్రను మీరు అధ్యయనము చేసుకొనదలచిన, నిజమునకు మీవృష్టి పథము నందుంచు కొనవలసిన వారు మహాత్ముడు.

మహాత్ముని క్రమములైన నీతిసైతిక ధర్మముల ప్రదర్శించి, సంవత్సరముల పాటు ఊచ్ఛస్థాయిలో దేశసేవాసంరంభ రతులై నిలచిన, ఆనేలాది ప్రజాసేవకుల చరిత్రలు కూడ మీ దృష్టిపథమునం దుంచుకొనుడు.

"లోగడ నేను ఈ మందిరమునకు ఒకటి రెండు పర్యాయములు వచ్చియున్నట్లు జ్ఞప్తియున్నది. రెండు సంవత్సరములక్రిందటగూడ నొకసారి వచ్చియుండినది అది నాకు బాగుగా జ్ఞప్తియున్నది. ఈ రెండు సంవత్సరములనుండియూ భారతదేశములో అనేక సంఘటనలు జరిగిపోయినవి. అచ్చట నున్న మేమందరమునూ బలశక్తిపరమైన అనుభవముల పొందవలసి వచ్చినది. వాని చిహ్నములు మా మనస్సులపై యెన్నటికి చెరగని సంభ్రమైన ముద్రలు వైచినవి. మాటలతో వర్ణించుటకు వీలులేని అనేక భయానక సన్నివేశములనుండి గడచితిమి. మహాత్ము డచ్చట లేకున్న, నేను మాత్రము మిగిలియుండెడివాడనో ఆ యగ్నిలో భస్మమైపోయి యుండెడివాడనో ఊహింపలేను.

[illegible] యగ్నిలో [illegible] కారణముగా కృష్ణ మీనన్ (లండన్‌లోని ఇండియా హైకమిషనరుగారు లండన్‌లో లేకపోయినందుకు విచారపడుచున్నాను. విశ్రాంతి తీసుకొనవలసినదిగా నేనే వారికి సలహా నిచ్చియున్నాను. ఆయన కర్మదీక్షకల ప్రతిభాశాలి" అని. తరువాతి, మాజీ ఇండియా సెక్రటరీ లార్డ్ పెథిక్‌లారెన్స్ గారు నెహ్రూను ఆశ్వాసించుచూ "ఎన్నో సంవత్సరములుగా, నెహ్రూ భారత ప్రధాని కావలెనని వాంఛించుచుండెడి వాడను. భారతదేశమునకేమేమి సాధింప వెంచిన కార్యము ఆ అయనవద్దాం సమర్పింప వెంచితిని. నా కోర్కె ఇప్పుడు సఫలీకృతమైనది. వారు ప్రధాని కావలెనని నేను కోరుటకు అనేక కారణములున్నవి. మానవులు పరస్పరము నర్థ కల్పించుకొను అఖాతముపై సంతతి నలు నిర్మించుటల ప్రతిభాశాలురలో పండితుడు కడు కాగు.

నాకు తెలిసినంతవరకు ప్రాక్పశ్చిమముల సమన్వయ పరచుటకు ప్రయత్నించుచున్నవారిలో ఆయన అగ్రగణ్యుడు. భారతాధ్యక్షుడయిన తరువాత ఆయన ప్రదర్శించిన సమన్వయము దృష్టిలో నుంచి యీ సమన్వయము అత్యవసరమైనది. అయినకు ద్వేషము మనుషులలో నేలేదు. పరాజయము కర్దిన్వ్యక్తుల పాతాళమునుటగాని, విజయసంప్రాప్తి గలిగినప్పుడు ఉబ్బిపోవుటగాని ఆయనపోలుగదు. కష్ట నిష్ఠురములందు స్థిరయియుగా అధిరోహించి, భారతి స్వాతంత్ర్య [illegible] తిని చేయుటకు అన్ని జాతులకును గూడ జాతి జూపియున్నాడు."

తరువాత, బ్రిటిషుకార్మిక మహాసభ మాజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ లాస్కీ ప్రసంగించుచూ "నేడు సాధారణ ప్రజాభిప్రాయమునకు నెహ్రూ వాత్సల్యము [illegible] మాదేశము. భారత దేశమునకు [illegible] మానవ కళాశాలలనుండి [illegible] చేసి, అచ్చటి స్త్రీ పురుషులను ఎంతో దీనులుగా చేసి వైచినది. [illegible] ఆర్థిక గుర్తింపుల అంతరాలు [illegible] ఈసమస్యను పరిష్కరించగల సామర్థ్యము నెహ్రూకు కలదు. ఆయన సమస్యకు [illegible] పరిష్కరించి, [illegible] ప్రదర్శించుచున్నారు." [illegible] సమస్యలన్నింటి [illegible] మహాసభ [illegible] ఆశ్చర్యపరచుచున్నది. మా అధ్యక్షులు." [illegible] మహాసభలో తిరిగి ఉపన్యసించిరి.

కార్మికులు అవసర పదార్థముల సప్లయి

షేక్ అబ్దుల్లాకు పండిట్ నెహ్రూ లేఖ

న్యూఢిల్లీ, అక్టోబరు 12: శీతకాలం వచ్చేలోగా ఇప్పుడే కాశ్మీర్ సంస్థానమునకు అవసరమైన పదార్థములను జమచేయగా రవాణా చేయవలసిందిగా అధికారులకు ఉత్తరువు పంపినట్లు తెలుపుచూ, లండన్‌కు వెళ్ళియుండుగా పండిట్ నెహ్రూ తనకు ఒక లేఖ పంపినానని, కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా, జమ్ము కాశ్మీర్ జాతీయ సమావేశాంతరం బహిరంగ [illegible] ఉపన్యసించుచూ విడుదల చేసెను.

ఓటరుల గుర్తుకు అవకాశం

రాష్ట్రీయ కమిషనరు ప్రకటన

మదరాసు, అక్టోబరు 12: జన్మరాష్ట్రపు ఎలక్షన్సు కమిషనరుగారు యిట్లు ప్రకటించుచున్నారు.—

ఓటరులుగా చేరదలచిన వారు దరఖాస్తులను పోస్టుద్వారాగాని, యితరుల ద్వారాగాని పంపవచ్చును. ఉద్యోగి తరులవలైనా సరే, ఏ సంస్థలకే పార్టీవారైనా సరే, ఇట్టి దరఖాస్తులను జమచేసి పంపిన కృషికలతో స్వీకరించి దళలు పుచ్చుకోబడును. అనర్హులు కాని వారి దరఖాస్తులు వ్రాతిమూలకంగా నుండాలి. ఇంకనూ వైనా రాసి, పీలయితే ఆ పీథిలో నుండేవారూ, లేక ప్రభుత్వోద్యోగులూ సాక్షి సంతకం చేయాలి. మదరాసులో కలక్టరాఫీసు నందు, మధుర, తిరుమనాపల్లి సేలం కోయంబతూరు, విజయవాడలందు డిప్టీతాశీదారులు, మునిసిపలు ఆఫీసులు, పంచాయతీ ఆఫీసులందు యీ దరఖాస్తులు స్వీకరించబడును. గ్రామాలందు గ్రామాధికారులే అక్షరాలు రాని వారి దరఖాస్తులు వ్రాయవచ్చును.

పంచాయతీ లందు గుడిసెలు, మునిసిపాలిటీలందు, మదరాసునందు ఏయిండ్లకైన ఎన్యూ మరేటరులు రాకుండా వుంటే ఆయా కార్యాలయాలకు తెలిపినచో వుంటనే చర్య కైకొనబడును. ఇదిగూడ పోస్టు ద్వారాగాని మనిషి ద్వారాగాని తెలుపవచ్చును.

ఇట్టి దరఖాస్తులన్నింటికి పద్దున విచారణ జరిపి, ఓటరుల జాబితాలు వ్రాత [illegible] రాష్ట్రంలో ప్రజలంతా పై విధంగా తోడ్పడవలెనని కోరుచున్నాను. వదలి పెట్టబడిన తావుల నూర్చి వచ్చిన ఫిర్యాదులన్ని వెంటనే పై అధికారులకు తెలుపమని ప్రభుత్వోద్యోగులను స్థానిక సంస్థల ఉద్యోగులను కోరుచున్నాను.

ఢక్కాలో హిందువుల ఇండ్ల సోదా

తూర్పు బెంగాల్ పోలీసుల చర్య

ఢక్కా, అక్టోబరు 9: లైసెన్సు లేని ఆయుధములను, మందుగుండు సామానును దాచియుంచే పరిచయకొరకు నిమిత్తం అక్టోబరు 7 వ తేదీన ఢక్కా పోలీసులు, నగరంలోని అనేకమంది హిందూ ప్రముఖుల యిండ్లను సోదాచేసిరి. ఢక్కా అప్పటి సంఖ్యాక సంఘాధ్యక్షుడైన శ్రీ, సి. దాస్, ఢక్కా మునిసిపాలిటీ మాజీ అధ్యక్షుడు, ఇండియన్ స్టేట్ కాన్సిల్ మాజీ సభ్యుడు అయిన శ్రీ. సి. దాస్, రాష్ట్ర [illegible] సి. సి. నాగర్ల గారల యిండ్లుకూడా సోదాచేయబడినవి. కొన్ని కత్తులు, బల్లెములు, లైసెన్సు న్న తుపాకులు కొన్ని యిండ్లలో పోలీసులకు దొరికినట. ఇవన్నీ పోలీసులు నిర్బంధించిరి. సుభాష్ చంద్ర పాకిస్థాన్ సోషలిస్టుపార్టీ కార్యాలయంకూడా సోదా చేయబడినట్టు సమాచారం వచ్చినది. ముగురు పార్టీ కార్యకర్తలు నిర్బంధింపబడిరి.

నెహ్రూకు కోపం.

"బ్రిటిషు ప్రజలు సానుభూతి చూపకపోవుట వల్లనే కాశ్మీరు [illegible] నెహ్రూ వాత్సల్యము [illegible] మాదేశము. భారత దేశమునకు [illegible] మానవ కళాశాలలనుండి [illegible] చేసి, అచ్చటి స్త్రీ పురుషులను ఎంతో దీనులుగా చేసి వైచినది. [illegible] ఆర్థిక గుర్తింపుల అంతరాలు [illegible] ప్రకటించినవారు [illegible] ఈసమస్యను పరిష్కరించగల సామర్థ్యము నెహ్రూకు కలదు. ఆయన సమస్యకు [illegible] పరిష్కరించి, [illegible] ప్రదర్శించుచున్నారు." [illegible] సమస్యలన్నింటి [illegible] మహాసభ [illegible] ఆశ్చర్యపరచుచున్నది. మా అధ్యక్షులు." [illegible] మహాసభలో తిరిగి ఉపన్యసించిరి.

టెలిఫోన్ పరిశ్రమ

బెంగుళూరువద్ద యంత్రాలయమునకు శంకుస్థాపన

బెంగుళూరు, అక్టోబరు 12: టెలిఫోన్ యంత్రసాధనములకై ఇంతవరకూ విదేశములపై ఆధారపడుచున్న ఇండియా యికనుండి వానిని స్వయంగా నిర్మించుకోగలందులకై భారత ప్రభుత్వం బెంగుళూరువద్ద దూరవాణీ నగర్‌లో స్థాపించదలచిన టెలిఫోన్ పరిశ్రమకు రాజధాని పౌరకార్యముల శాఖా ఉపమంత్రి శ్రీ కృష్ణదాలాల్ నేడు శంకుస్థాపనచేసెను.

ఈ పరిశ్రమాగారము సంవత్సరమునకు 2 కోట్ల రూపాయల టెలిఫోన్ యంత్రములను తయారుచేయగలదని, ఇక మూడేండ్లలో టెలిఫోన్ సాధనములన్నీ అతివేగంగా నిర్మింపగల స్థితికి ఫ్యాక్టరీ రాగలదని, మేనేజింగు సంస్థాధ్యక్షుడు వి. కె. ఆర్. మీనన్, కర్టిస్‌లాల్‌ను ఆహ్వానించు సందర్భమున వివరించెను.

ఫ్యాక్టరీ నిర్మాణములో భారత ప్రభుత్వమునకు సాయమునేయుటకై ఒక లండను టెలిఫోను కంపెనీకూడ భాగస్వామిగా చేర్చబోబడెను. లండను కంపెనీ టెక్నికల్ వివరములను, తమ పద్ధతులను, తమ నిపుణులనుగూడ ఇచ్చుటకు అంగీకరించినది.

బెంగుళూరులో ఈ జాతీయ పరిశ్రమ స్థాపించుటకెంతో ఉత్సాహము, కార్యదీక్ష చూపిన భారత వార్తా పౌరకార్యముల మంత్రి రాఫీఅహ్మద్ కిద్వాయ్‌కు మేనేజింగు సంస్థాధ్యక్షుడు వి. కె. ఆర్. మీనన్ అభినందనము లర్పించెను.

సిమెంటుపైపుల ఫాక్టరీ ప్రారంభోత్సవం

భీమవరం, అక్టోబరు 8: పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు కాంటి సెంటర్ ప్రేడింగు కంపెనీవారి సిమెంటు పైపుల ఫాక్టరీ ప్రారంభోత్సవం జరిపిరి. ఆ సందర్భపు సభకు అల్లూరి సత్యనారాయణ రాజుగారు అధ్యక్షత వహించిరి. దంతులూరి నారాయణరాజు, మాగంటి బాపినీడు, నడింపల్లి తిరుపతిరాజుగార్లు మొదలయిన ప్రముఖులు ఉపన్యసించిరి. మంత్రిగారు ఇట్టి పరిశ్రమల అభివృద్ధి ఆవశ్యకతను గురించి చెప్పిరి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

విజయవాడ, అక్టోబరు 11: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం అక్టోబరు 24-వ తేదీ ఉదయం సాధారణ వ్యవహార నిర్వహణ నిమిత్తము, మధ్యాహ్నము రాష్ట్రపతి ఎన్నికనిమిత్తము ఆంధ్రరత్న భవనంలో జరుగునని ప్రధాన కార్యదర్శి ఓబులరెడ్డిగారు ప్రకటించిరి.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యవర్గము నెన్నుకొనుటకుగాను ఆ జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం నవంబర్ మొదటివారంలో జరుగుననికూడ వారు ప్రకటించిరి.

గోవిందరాజాచారి, నారిమన్‌గార్ల మరణములకు సంతాపం

బరంపురం, అక్టోబరు 7: నిన్న సాయంకాలం ఆంధ్ర భాషాభివర్ధని సమాజం హాలులో డాక్టరు పి. సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద కీ॥శే॥ నారిమన్, న్యాయమూర్తి వి. గోవిందరాజాచారగార్ల అకాల మరణమునకు సంతాపము వెలిబుచ్చుట కొక సభ జరిగెను. శ్రీ మోచర్ల సీతారామయ్యగారు తీర్మానములను ప్రతిపాదింపగా ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

కీ॥శే॥ కొత్తపల్లి లక్ష్మయ్యగారి సేవాప్రశంస

నూజివీడు, అక్టోబరు 8: ఆంధ్రనాటక కళాపరిషత్తు ప్రధానకార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు: ఆంధ్రనాటక కళాపరిషత్తు స్థాపకులలో ముఖ్యులును, చిరకాలము పరిషత్తు కార్యదర్శిగానుండి పరిషత్తు కార్యములు అద్వితీయముగా నిర్వహించిన వారును అయిన శ్రీ కొత్తపల్లి లక్ష్మయ్యగారు మరణించినవార్త అమితమగు విచారమును కలిగించినది. నిరాడంబరముగా నిస్వార్థముగా లక్ష్మయ్యగారు పరిషత్తుకు చేసినసేవ అమూల్యము. వనిపోవు సమయమున ఆయన 'నా పరిషత్తు' అని అనుచుండెడివారు. గత సంవత్సరం విజయవాడలో జరిగిన పరిషత్తు లక్ష్మయ్యగారిని సన్మానించి తన ధర్మమును నిర్వర్తించినది.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు, ఆంధ్ర నట, నటీలోకము లక్ష్మయ్యగారికి ఎంతో ఋణపడియున్నది. పెద్దలందరును ఆయనంటి లక్ష్మయ్యగారి స్థిరమైన స్మారక చిహ్నమును నెలకొల్పుట ధర్మము.

మృత్యుంజయ నటరాజయూర్తి శ్రీ లక్ష్మయ్యగారి ఆత్మకు శాంతి కలుగుగాక! లక్ష్మయ్యగారి కుటుంబమునకు హృదయపూర్వకమగు సానుభూతిని తెలుపుచున్నాము.

పటేల్ ఉద్ఘాటన

(1-వ పేజీ తరువాయి)

ఆహారము, వస్త్రములు, కారులు, టాంకులు, నూనె మొదలైన పరిశ్రమలు తేక పైనికబలము లేదు. వీటికొరకు నేడు మనము అధికముగా ఇతరులమీదను, దిగుమతుల మీదను ఆధారపడియున్నాము. ఇంతవలన ప్రయోజనములేదు. మన పైన్యములకు కావలసిన పరికరములు, ఆయుధములు మనమే ఉత్పత్తిచేయవలెను. స్వాతంత్ర్యము లభించినప్పటికాలమే అయినను, మనము పూర్వపెన్నడు ఎరుగని ఐక్యత సాధించగలిగితిమి. దీనిని దక్కించుకొని దీని పునాదిపై ఉన్నతి నిర్మించుకొనవలెను. పరిశ్రమలను ప్రభుత్వపరముచే యుటమనుటంచిగాని, ప్రత్యేకమైన మార్గములను నుంచిగాని, పారిశ్రామిక అంతర్శేషకను కూలుముగాని ముప్పుటించుట కిది తరుణము గాదు. పరిశ్రమలు ప్రభుత్వపరము కావలెనని యు, పైన్యపోస్టుశాఖలలాభములు పంచబడవలెనని యు కొందరు ఆందోళనచేయుచున్నారు. ఇవి ఒక్క నాడుగా సాధించు పనులుగావు. కనీస ము అయిదు సంవత్సరములపాటు పెట్టుబడి బాధలు, పారిశ్రామికులను సఖ్యతతో పని చేసిన ప్రభుత్వము బలపడగలదు."

ఇతర దేశములనుగురించి ఇండియాకున్నే హృదయమే కలదనియు, దురాశగాని దురాక్రమణ వాంఛగాని లేదనియు చెప్పుచు, పాకిస్తాను విషయమై ఇట్లనెప్పెను.

"పాకిస్తాను ఇండియాను శత్రుదేశముగా చూచుచున్నది. ఇక ఈ రెండు దేశముల మధ్య నిజమైన సఖ్యత ఎట్లు పొసగును? వారికి మన మైత్రి నిజముగ కావలెనన్న వారిచిత్తము పూర్తిగా మారవలెను. ఇండియాలోని భాగమైన కాశ్మీరులో వారు ప్రవేశించి, కాశ్మీరు వదలిపోలేమనుచున్నారు. అదే వారి అభిప్రాయమైన పాపు కాశ్మీరునుపట్టుకొని వ్రేలాడవచ్చును. కాని కాశ్మీరుమండి ఒక్క అంగుళము కదలుటకుకూడ మనము ఒప్పమని నేను చెప్పుచున్నాను."

ప్రస్తుత ఆర్థికస్థితినిగురించి ఆయన ఇట్లు చెప్పెను:

"ప్రజల ఇక్కట్టుకు మూలము ధరల పెరుగుదల. ఉత్పత్తి పెరిగినగాని ఇది చక్కబడదు. మనకు కావలసిన ఆహారము ఉత్పత్తి అగుటలేదు. దానిని దిగుమతిచేసుకొనుచున్నాము. దీని మూలమున విపరీతవ్యయ మగుచున్నది. ఉత్పత్తి శాఖలలో అంతఃకలహములు అంతరించి అందరికృషియు ఉత్పత్తి పెరుగుదలకై కేంద్రీకరించవలెను. పరిశ్రమ ద్వారా దేశము బలపడవలెను. ప్రస్తుత పరిస్థితిలో ప్రజలందరును ప్రభుత్వమునబలపరచవలెను. ప్రభుత్వములో ప్రతికూలపక్షముండవలెనని అనేకులనుచున్నారు. దానికేమి? ప్రతికూలపక్షముండవచ్చును. కాని ప్రభుత్వ నిర్వహణకు ప్రతిబంధకములు మాత్రముండరాదు. పెట్టుబడిదారి కార్మిక సంఘర్షణలుండరాదు. ఈ సంఘర్షణలు ప్రతిబంధకములుగా పనిచేయును. బొంబాయిలోనూ, కలకత్తాలోనూ సమ్మెజరుగుట అవివేకము. గోధుమలు మొదలైన ఆహారపదార్థములు ఇరుకూలముగా నిలచిపోగలవు. దేశపరిస్థితి అనుకూలముగనున్నది. దేశసంపద వ్యాయముగ అందరకు చెందవలెనటకు పండితులు లేరు. కార్మికులు లాభములు భాగములోరుచున్నారు. అది న్యాయమే. కాని పంచుకొనుటకు సంపద ఉండవలెనుగదా. కనుకనే దేశమును బలపరుచుటకు పెట్టుబడిదారులను కార్మికులును కలసి కృషిచేయవలెను. ప్రస్తుత పరిస్థితులలో ఇండియాకు కేంద్రమున బలమైన ప్రభుత్వముండవలెను. మన అవసరములన్నియు, మన పైనికావసరములన్నియు మనమే ఉత్పత్తిచేసికొనవలెను. మన పరిశ్రమలు బాగుగా విస్తరించవలెను. ప్రపంచము గాంధీజీని అనుసరించుచోచరఖా అన్ని సమస్యలను పరిష్కరించగలదును. కాని అట్లు జరుగుటలేదు. ఇది లోపభూయిష్టమైన ప్రపంచము. దానిని ఇండియా అనుసరించక తప్పదు."

పరిశ్రమలు ప్రభుత్వపరము చేయుటను గురించి చెప్పుచూ ఆయన ఇట్లనెను:

"మనదేశము దాస్యములోనుండగా మన పెట్టుబడిదారులు పెద్ద పరిశ్రమలను నెలకొల్పిరి. కాని స్వాతంత్ర్యము వచ్చిన తరువాత వీటిని కొందుటకు భయపడుచున్నారు. వారు అనుమానమునకు గురి అగుచూ, అనుమానించుచున్నారు. ఈ అనుమానములు తొలగవలెను. దేశక్షేమమే ప్రధానలక్ష్యము కావలెను. రాష్ట్రభాషా వివాదములు అంతరించి దేశక్షేమే ప్రధానము కావలెను. లేనిచో అభ్యుదయము లేదు. బర్మా, మలయా, చైనాలలోనూ, ఆస్ట్రేలియా అసియా అంతటను భిన్నమైన ప్రజాసంఘర్షణ జరుగుచున్నది. అటువంటి సన్నివేశము ఇండియా ఏర్పరచుకొంటుంది. ఇండియాను మహత్తరమైన దేశమొనర్చుటకుగాను పాటుపడు ఆదర్శమును అందరికీ కలదు. ఇతర దేశములమీద ఆధారపడక, మనమంచిరమును ఏకముగానుండి మన అవసరములు సమగ్రముగా సాధించుకొనవలెను."

ఇట్లు ఉపన్యసించి పండిత్ గోవిందవల్లభ్ పంత్ రాష్ట్రపతి ఎన్నికనిమిత్తము తమ అభ్యర్థిగా ఇతరులమీదను, దిగుమతుల మీదను ఆధారపడియున్నాము. ఇంతవలన ప్రయోజనములేదు. మన పైన్యములకు కావలసిన పరికరములు, ఆయుధములు మనమే ఉత్పత్తిచేయవలెను. స్వాతంత్ర్యము లభించినప్పటికాలమే అయినను, మనము పూర్వపెన్నడు ఎరుగని ఐక్యత సాధించగలిగితిమి. దీనిని దక్కించుకొని దీని పునాదిపై ఉన్నతి నిర్మించుకొనవలెను. పరిశ్రమలను ప్రభుత్వపరముచే యుటమనుటంచిగాని, ప్రత్యేకమైన మార్గములను నుంచిగాని, పారిశ్రామిక అంతర్శేషకను కూలుముగాని ముప్పుటించుట కిది తరుణము గాదు. పరిశ్రమలు ప్రభుత్వపరము కావలెనని యు, పైన్యపోస్టుశాఖలలాభములు పంచబడవలెనని యు కొందరు ఆందోళనచేయుచున్నారు. ఇవి ఒక్క నాడుగా సాధించు పనులుగావు. కనీస

నీవు లివర్ డి-తివర్ కావచ్చును

లివర్జన్ వల్ల

డి-తివర్ అనగా పిత్త కోస దోష పరిహారము.

కావలెను

కృష్ణాజిల్లా పామర్రు పంచాయితీ బోర్డులో రెండు గుమస్తాపదవులకు అర్హత కలిగిన అభ్యర్థులనుండి, ది 20-10-48 లోపల దరఖాస్తులు తీసికొనబడును. రెండు పోస్టులలోనూ ఒకటి ఖాయమైనది. రెండవది బహుశా ఖాయము కానున్నది. నెలకు రు. 30-8/2-45-2½/2-50 జీతమున్నూ, అమలులోనున్న ఖరువుభత్యమున్నూ ఇవ్వబడును. పంచాయితీ అనభవమున్న అభ్యర్థులకు ప్రాముఖ్యమివ్వబడును.

యస్. అకలంకస్వామి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పంచాయతీ బోర్డు;
పామర్రు, కృష్ణాజిల్లా.

గ్రైపెలిక్స్ బిడ్డల ఆజీర్ణ, అంత్ర, లివరు వ్యాధులకు, వజ్రాయు దమ. బలవర్ధకసంజీవి.

డైజెస్టోల్ పెద్దల ఆజీర్ణవ్యాధుల కమోఘమైనది.

సింథటిక్ మెడికల్ ప్రొడక్ట్స్ ఒంగోలు. మద్రాసు.

ప్లాస్టు-స్టాండర్డు డ్రగ్ & కెమికల్సు కో. ఏ. టి. మద్రాసు.

కాశీయాత్ర
[illegible]-11-48 తేదీ హాల్టీ [illegible] నుండి (స్పెషల్) [illegible] యలు దేరును. 70 స్థలములు - 50 రోజులు. 3-వ తరగతి రు. 125/-లు. [illegible] వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.
[illegible] గౌరీశంకర్ అండ్ కంపెనీ, [illegible] హాలు బ్లి. M. S. M. Ry.

[illegible]TIONAL REDUCTIONS
[illegible]చినవే Made. Grtd. 3 Years.

LADIES. SPECIAL QUALITY.

7 Jewels Chrome Steel back. Rs. 65/-	15 Jewels Rolled Gold Steel back Dastproof. Rs. 80
Rolled Gold Rs. 75/-	15 Jewels Chrome case. Rs. 36
5 Jewels Rs. 55/-	4 Jewels Chrome Case with silk band. Rs. 35/-
5 Jewels Chrome	Centre-Sec. Rs. 25

Order or write for catalogue.
OMER & Co., (Importers. Sec A. P.), 142/6, Radha Bazar Street, Calcutta.

[illegible]ుననసారచందిని
[illegible]రువు, తెలుపు, పసిమి, చురుకుగల [illegible] వ్యాధులను ఖండించును. సీసా రు 2-4/ [illegible]నమునకు చందిని అత్తరు సీసా రు.1/- [illegible]త్యేకం. ఏ. కే. ఏ. అండ్ కంపెనీ [illegible]టం, పెరిదేవి, నెల్లూరుజిల్లా [illegible] మొదలియారి. మద్రాసు
[illegible] Published by [illegible] Andhra Patrika [illegible] St. Madras.

'పతనమౌతున్న ప్రజలను ఉద్ధరించిన మహాపురుషుడు'

మహాత్మాగాంధిని గురించి ప్రకాశంపంతులు ప్రశంస

రాజమహేంద్రవరంలో శిలావిగ్రహ ఆవిష్కరణము

రాజమహేంద్రవరం, అక్టోబరు 9: "పతనావస్థలో నున్న ప్రజాబాహుళ్యమునకు తిరిగి మానవత్వమును ప్రసాదించి పైకెత్తిన మహాపురుషుడు గాంధీజీ శిలావిగ్రహమును ఆయన జయంత్యుత్సవ సందర్భములో నిచ్చట ప్రతిష్ఠింపజేయుట చాల సంతసింపదగిన విషయము. నేడా మహాత్ముడు మన మధ్య లేకపోయినను, ఆయన మన కప్పగించిన "సత్యాగ్రహము" అను మహాయుధమువలన నెట్టి ఘన కార్యమునైనను సాధింపగలము. న్యాయరక్షణ కవసరమైనపుడీ సత్యాగ్రహ విధానము నమలుపరచుటకై ప్రతిచోట "సత్యాగ్రహ ఆశ్రమము" లేర్పడవలెను. ఈ రాజమహేంద్రపుర వాస్తవ్యులు మొదట అట్టి ఆదర్శపూర్వకమగు "సత్యాగ్రహ ఆశ్రమము"ను నిర్మించవలెనని నా లోకిక." అని నిన్న యిచ్చట జాంపేట ఆంధ్రకేసరి చౌక్‌లో గాంధీజీ శిలావిగ్రహము నావిష్కరించిన సందర్భములో శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు రుద్బోధించిరి.

శ్రీ ప్రకాశం పంతులుగారు ఇందు నిమిత్తం నిన్న ఇచ్చటికివచ్చిరి. గోదావరి స్టేషన్‌లో వేలకొలది ప్రజలు జై. జై. నినాదములతో సుస్వాగత మొసంగిరి. స్టేషనువద్దనుండి ప్రకాశంగారిని కారులో ఊరేగించిరి. వారి రాకకు సంతోషపూర్వకముగ దుకాణము లన్నియు మూయబడెను. సాయంత్రం ఆంధ్రకేసరి చౌక్‌లో ఏర్పాటు అయిన బహిరంగ సభకు ప్రకాశంగారు రాగానే లెక్కింపరానన్ని పూలమాలలతోను, "ఆంధ్రకేసరికి జై" అను నినాదములతోను ప్రజలాయనను సన్మానించిరి. చేనేత పారిశ్రామికులు స్వాగత పత్రము సమర్పించిరి. మునిసిపల్ చైర్మన్ డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు గారు జెండా ప్రతిష్ఠ జరిపిన తర్వాత సభాధ్యక్షులు శ్రీ త్రోవిడి లింగరాజుగారు మాట్లాడుచూ గాంధీజీ శిలావిగ్రహము నావిష్కరించుటకు ఆంధ్రదేశములో ప్రకాశంగారే తగినవారనిరి. ప్రకాశం పంతులుగారు గాంధీజీ శిలావిగ్రహము నావిష్కరించిన పిదప, విగ్రహ నిర్మాణ సంఘువారు శిల్పి శ్రీ వెనమరెడ్డి సుబ్బారావుగారి కీయదలచిన పారితోషికమును ప్రకాశంగారే ఆ శిల్పికిచ్చి ఆశీర్వదించిరి. తర్వాత ప్రకాశంగారిట్లు ఉపన్యసించిరి:

"ఈ విగ్రహము శిలావిగ్రహమని మీరు తలచుచున్నారు. కాని యిది సజీవ విగ్రహమే. గాంధీజీ మన మధ్య లేకపోయినా మన మధ్యనే యుండి మనలను నడిపించుచున్నట్లున్నది. మనలో యీ తరమువారు చాలమంది గాంధీని దర్శించిరి. కాని మన తరువాత తరమువారికి, ఆయనను చూచు భాగ్యము లేదు. వారిటువంటి విగ్రహములు చూసియైన తృప్తిచెందుదురు. అందుకిట్టి విగ్రహము లత్యావశ్యకము. రాముడు, కృష్ణుడు మున్నగువారొక ధర్మమును నిలబెట్టుటకై యవతరించిరి. కాని మహాత్మా గాంధి అట్లుకాక ప్రతిమానవుడు తనలోని మానవత్వమును గుర్తించుకొని ఆత్మశక్తిని పెంపొందింపజేసికొనునట్లు కృషిచేసెను. అంతేగాక జాతిమత భేదములు పోగొట్టుట కాయన చేసినకృషి వర్ణనాతీతము. మేమెవరమైనను ఆయన ప్రార్థనాసమావేశమునకు వెళ్లినచో హిందూ-మహమ్మదీయ క్రైస్తవ ప్రార్థనలుఅన్నియు ముగియువరకు బయటకు రానిచ్చెడివాడు కాడు. ఇక, ఆయన రాజకీయ జీవితములోని ఘట్టములు చెప్ప నారంభించినరోజులు గడచిపోవును. ఇటువంటి మహాపురుషులు ప్రపంచ చరిత్రలోనే బహుస్వల్పము. న్యాయరక్షణకై సత్యాగ్రహము అనుఆయుధమును మహాత్ముడు మనచేతులలో పెట్టెను. యెచ్చట నెట్టి అన్యాయములు జరిగిననువాటిని యీ ఆయుధముద్వారా నిర్మూలించవచ్చును. ప్రభుత్వములో అరాజకము ప్రబలినను యిదియే నివారణకు మార్గము. ఇదేమి విచిత్రమోగాని నేడు మంత్రులే ఒకరిపై నొకరు సి. ఐ. డి. లుగా పని చేయుచున్నారు. ఇదంతయు గమనించిన అంతకంతకు ప్రభుత్వములోకూడ అక్రమ చర్యలు వ్యాపించుచున్నట్లున్నది. ఏ సమయములో నెట్టి పరిస్థితులేర్పడినా యీ సత్యాగ్రహముద్వారానే ప్రజలు న్యాయము నలకొల్పవలెను. కనుక మీరు మొదట యింగుకు పూనుకొని యీ పవిత్రగౌతమీ తీరమున "సత్యాగ్రహ ఆశ్రమము" నెలకొల్పవలెనని కోరుచున్నాను."

రాష్ట్రపతి ఎన్నికనురించి ప్రసంగించుచూ యీసారి డాక్టర్ పట్టాభిగారు తప్పక అధ్యక్షులు కాగలరని, బహుశ తక్కువ వారంతా ఉపసంహరించుకొనవచ్చుననీ, ఒకవేళ ఎవరైన పట్టాభిగారితో పోటీచేసిన ఓడిపోగలరని ప్రకాశం పంతులుగారు వక్కాణించిరి.

కాళిదాసు ప్రవక్తకవి

నగరములో జయంత్యుత్సవము

చెన్నపట్నం, అక్టోబర్ 12: "కవి ప్రాగ్రహిద్వారా సహృదయుల మన్ననను పొందగలడు. నీరసవస్తువును రసాత్మకముచేసి పండితుల నాహ్లాద పరుపగలడు. ప్రకృతి అంతయూ కవితా వస్తువుతమై యున్నది. ప్రతిభావంతుడై, ఉచితానుచిత వివేకముగలకవి నీవస్తువునుగూడా కావ్య వస్తువుగా పరిగ్రహించి తన రసపారీణతను ప్రదర్శించి, విజ్ఞులకు రసానుభూతి కల్గింపగలడు. కావ్యవస్తువుయొక్క ఉత్కృష్టత కవియొక్క ప్రౌఢిపై ఆధారపడియుండును." అని వివేకానంద కళాశాల సంస్కృతాధ్యాపకులు శ్రీ వెంకటరాఘవాచారి, నిన్న చెన్నపురి సంస్కృతపరిషత్తువారిచే ఏర్పాటు చేయబడిన కాళిదాస జయంతి సందర్భములో ప్రసంగించుచూ చెప్పిరి. కావ్యక్రమమునకు శ్రీ పూరి శంకరాచార్యస్వామి అధ్యక్షత వహించిరి.

శ్రీ వెంకటరాఘవాచారి సంస్కృతములో ప్రసంగించుచూ, కవులు మూడు విధములనిరి. కావ్యకవులు, భక్తకవులు, శాస్త్రకవులు. కాళిదాసు కావ్యకవి. అంతేకాదు. భక్తకవికూడాను. పార్వతీ పరమేశ్వరుల శృంగారవర్ణన చేయుటలో కాళిదాసు ఔచిత్యమును చూపలేదని కొందరు విమర్శింతురు. ఉత్తమ దేవతలకు మానవ శృంగార చేష్టలను అంటగట్టుట అనౌచిత్యమని వారి వాదన. ఔచితిలేకుండగా రసపరిణీత్వము సిద్ధించదు. జయదేవుడు శృంగార రసపూర్వకముగా రాధాకృష్ణులను భజించెను. ఇందు రసౌచితి లోపించినదా? జయదేవుడు మహాభక్తకవి. కాళిదాసుకూడా భక్తకవి. ప్రఖ్యాత సాహిత్య విమర్శకుడు ఆనంద వర్ధనుడుకూడా ఇట్లే భావించెను. పైగా కాళిదాసుయొక్క కావ్యసృష్టి నుండి, వామనుడు తనురచించిన అలంకార గ్రంథ సామగ్రిని స్వీకరించెను. రసౌచితి లోపించినచో పూర్వకవులు విమర్శకులు కాళిదాసును క్షమించెడివారుకారు అని వెంకట రాఘవాచారిగారనిరి.

డా॥పి. నాగరాజారావు మాట్లాడుచూ వాల్మీకి, వ్యాసులవలె కాళిదాసు భారత విజ్ఞాన ప్రతినిధియనిరి. హిందూమతమునకు, సోమిజంకువలె ఒక నిర్లీతరూపము లేదు. కాని ఈ మార్గము హిందూధర్మపు నిత్యసత్యములను మానవులకనుసరయోగ్యములుగాచేసిరి. ధర్మము అభ్యాసయోగ్యము కాదని త్రోసిపుచ్చుట కొందరి అలవాటు. హిందూధర్మమును గ్రహించుట కొక యోగ్యతకావలెను. అధర్మము నవమించుటే సనాతనత్వము. కాళిదాసు హిందూ జీవితమును అభ్యాససాధ్యమైనదిగా చిత్రించెను. హిందూ జీవితమును దృశ్యవాక్యములుగా రచించెను. శృంగారమును సహధర్మచారిణీత్వముగాచూపెను. భౌతికానందమునకు అధ్యాత్మిక చింతకు గల పరస్పరసన్నిహితత్వమును వివరించెను. కాళిదాసు పురాణకర్తకాడు. ఆయన కావ్యములు సార్వకాలీనమైనవి; నిత్యమైనవి. అతడు ప్రవక్తకవి. జీవితమునుపూర్ణముగాజీవించి,రసానుభూతిని మోక్షోన్ముఖముచేయుటే కాళిదాసుయొక్కలక్ష్యము. హిందూజీవన లక్ష్యము సన్న్యాసముకాదు; ధార్మికానంద మేలక్ష్యము. అంతమాత్రముతో కాళిదాసు స్వభావవాదిగాని, యదృచ్ఛావాదిగాని కాడు. సంపూర్ణజీవనమే కాళిదాసులక్ష్యము. అదే హిందూమత లక్ష్యము అని డా॥ నాగరాజరావు అనిరి.

శ్రీ శంకరాచార్యస్వామి మాట్లాడుచూ సంస్కృతము రాష్ట్రభాష అగుట తమ అభిమతమనిరి. కాళిదాసు నుగురించి మాట్లాడుచూ, అతడు ధర్మస్వభావముపై, అనగా ఆత్మశక్తిపై ఆధారపడెననిరి. శకుంతలను ప్రేమింపదలచినపుడు, దుష్యంతుడు తన ధార్మిక స్వభావముపై ఆధారపడెను. అతని ఆత్మ ప్రేమింపవచ్చునని చెప్పినది. అతడట్లేచేసెను,అనుచూ శ్రీ స్వామీజీ, కాళిదాసు తుంగవంశపు రాజసు అగ్నిమిత్రుని కాలమునాటి వాడనిరి. అనగా క్రీస్తుకు పూర్వము 10,000 సం॥ నాటివాడు అని తాము జరిపిన పరిశోధనలలో తేలినదని స్వామీజీ అభిప్రాయపడిరి.

శ్రీ కనకం ఉప్పలస్వామిగారి వందన సమర్పణతో సభా కార్యక్రమము సమాప్తి చెందెను. (స్వ. వి.)

కస్తూరిబా శిలావిగ్రహ ప్రతిష్ఠాపన

తెనాలి, అక్టోబరు 6: సంగం జాగర్లమూడిలో మొన్న కస్తూరిబాశిలా విగ్రహ ప్రతిష్ఠ చింతమనెని భావయ్య చౌదరిగారిచే జరుపబడినది. క్రొత్త భావయ్య చౌదరిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగినది. కస్తూరిబా గాంధిగార్ల ఆదర్శమును గురించి నీలం రాఘవయ్య, గుర్రపల్లి వెంకటప్పశాస్త్రి, చింతమనెని భావయ్య చౌదరిగార్లు మాట్లాడిరి.

స్థానిక పరిపాలనా చట్టంపై విమర్శ

తెనాలి పురపాలక సంఘ సమావేశంలో తీర్మానం

తెనాలి, అక్టోబరు 4: ప్రస్తుతము అమలులోవున్న స్థానిక స్వపరిపాలనా చట్టమును ప్రభుత్వము ఇంకను మార్చనందుకు విచారము వెలిబుచ్చుచు, రాష్ట్రంలోని అన్ని రాజకీయపక్షముల ప్రతినిధులతో సమగ్రముగ చర్చించిరి. కొత్తచట్టమును ఈ సంవత్సరాంతములోగా నైనను ప్రజాభిప్రాయమునకు ప్రకటించవలెనని ప్రభుత్వమును కోరుచు, ఈ పురపాలక సంఘము ఇటీవల సమావేశమైనప్పుడు పి. రాయ్ గారొక తీర్మానం ప్రతిపాదించిరి. అన్ని మునిసిపాలిటీలు ఇదేవిధముగ తీర్మానించి ప్రభుత్వమునకు పంపవలెననికూడా ఆ తీర్మానములోకలదు. ఉపద్రష్ట వెంకట రామయ్యగారు తీర్మానమును బలపరిచిరి. గోపరాజు కృష్ణమూర్తిగారు, తీర్మానము ప్రభుత్వమును విమర్శించు చున్నందువల్ల దానిని త్రోసివేయవలెనని సూచించిరి. చైర్మన్‌గారందుకు నిరాకరించగా, అందుకు అసమ్మతిగా కృష్ణమూర్తిగారు సభనుండి వెడలిపోయిరి. పిమ్మట తీర్మానమును ఓటుకుపెట్టగా అనుకూలముగ చైర్మన్‌గారితోసహా 5 గురును, ప్రతికూలముగ 13 మంది వోటు చేసినందున తీర్మానము వోడిపోయెను.

ఇది జరుగుటకుముందు సంఘమువారు, విజయవాడలో ప్రకాశం పంతులుగారి లోహ విగ్రహప్రతిష్ఠాపనా సంఘమునకు రూ. 200/-లు విరాళమివ్వ తీర్మానించిరి.

ఆదిఆంధ్రశాఖ వెంజర్సు స్కూలును తిరిగి ప్రారంభించవలెనని, పట్నంలో రోడ్లువేయుట మొదలైనవాటి విషయంలో ఇంజనీరుగారు అక్టోబరు 12 లోగా ఒక స్టేటుమెంటు తయారుచేయవలెనని ఒక తీర్మానముచేసిరి. పోలు వగైరాలకు లైసెన్సులు ఇవ్వరాదనికూడ తీర్చానించిరి.

కవున్సిలు హాలులో సాతులూరి వెంకట స్వామిగారి ప్రవర్తన సరిగా లేదని వారిపై ప్రభుత్వం వారు నోటీసిచ్చిన మాట నిజమేనా యని బిట్రా శ్రీరాములు గారు అడిగిన ప్రశ్నకు చైర్మన్‌గారు యీ విషయంలో ఏ విధమగు కాగితం రాలేదని జవాబొసంగిరి. తరువాత సాతులూరి వెంకట స్వామిగారు చైర్మనును ఏల తొలంగించ గూడదని 15 రోజులగడువుతో ప్రభుత్వంవారు నోటీసిచ్చిన మాట నిజమేనా, నిజమైనచో, నోటీసుకాపి, అందుకు చైర్మన్‌గారు ఏమైన జవాబొసంగినచో పదరుకాపి, కవున్సిలు వారి ఎదుట నుంచెదరా, యని అడిగిన ప్రశ్నకు చైర్మన్‌గారు యీ విషయంలో రావి సత్యనారాయణగారికి ప్రభుత్వం వారికి ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవనియు, సహాయము వచ్చినప్పుడు కవున్సిలు వారి ఎదుట నుంచబడునని జవాబొసంగిరి. పిమ్మట, హైదరాబాదులో రజాకార్లు కమ్యూనిష్టులు సాగించిన నిరంకుశ రాక్షస విధానాన్ని అంతే మొందించుటకు గాను ఇండియన్ యూనియన్ తీసికొన్న చర్యను అభినందించుచు గోపరాజు క్రిష్టమూర్తిగారు తీర్మానమును ప్రవేశపెట్టిరి. రావి వెంకటసుబ్బయ్యగారు బలపరచిరి పి. రాయిగారు తమ డిసెంటును వ్రాయవలసినదిగా కోరిరి. చైర్మన్‌గారు రజాకార్ల ప్రసక్తి మాత్రమె తీర్మానములో నున్న చాలునని, కమ్యూనిష్టు ప్రసక్తి ప్రస్తుతం అనవసరమని తీర్మానము నుండి తొలగించిరి. తీర్మానోపపాదకులు ఆపదము వుంచవలెననిరి.

కడప పురపాలకసంఘ పరిపాలనా నివేదిక

కడప, అక్టోబర్ 7: ఈ పురపాలకసంఘం తొలూసు 1947-48 సంవత్సర పరిపాలనా నివేదిక చైర్మన్ శేషయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షతను నిన్న జరిగిన సమావేశములో ఆమోదింపబడెను. గత సంవత్సరము రూ. 8853/-లు నిలువతో ప్రారంభముకాగా ఈ సంవత్సరం రు. 12,270/-లతో ప్రారంభమాయెను. పోయిన సం॥ రు 1,96,048/-వసూలు ఆయెను. ఈ సం॥ 2,50,922/-వసూలు కాబడెను. ముఖ్యమైనరోడ్లపై బండ్ల రాకపోకలు ఎక్కువగా ఉండుటవల్ల ఎన్నిమార్లు రిపేరుచేసినను అవి చాల అసంతృప్తికరముగా ఉన్నవి. రోడ్లపై దుమ్ము లేవకుండా చేయవలెనని రు. 64,800/-ఖర్చుపెట్టి ముఖ్యమైన వాటిని సిమెంటురోడ్లుగా చేసినప్పటికి ఇది సాధ్యముకాదు. టపునకు త్రాగునీరు సప్లయిచేయు నీటిగొట్టములు 58 సంవత్సరముల క్రిందటివి. అవి నీటి ఒత్తిడికి పలు ప్రదేశములలో పగలిపోవుచున్నవి. వాని నన్నిటిని తీసి క్రొత్త గొట్టములను వేయుట అవసరము. పట్టణములో దక్షిణపువైపు ఎత్తుగాఉన్న ప్రదేశములకు త్రాగునీరు సమృద్ధిగాను, బాగుగానూ సప్లయి కావలెనని ఎస్టిమేటు రివర్వాయిరును ఒకటి కట్టించవలెను. పాఠశాలకుపోవు ఈడుగల బాలబాలికలకు విద్య రావలెనని నిర్బంధం ప్రారంభవిద్య ప్రవేశపెట్టవలెనని నివేదికలో గలదు.

అన్ని ముఖ్య కేంద్రములలోను.....

రేపు విడుదల

ఉదయ శంకరుని కల్పన

జెమిని రివోజ్

అద్భుత నృత్త గానచిత్రము....

మీరు తరచుగా వినేది..



అవి మంచివి.. అవే విల్సు